ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 263, పేజీలు - 09

మంగళవారం, జనవరి 2, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## జైల్లో ఉన్న ఆ ఐదుగురు నా హీరోలే

6లో



## నింగిలోకి దూసుకెళ్లిన
# పీఎస్ఎల్వీ సీ-58
### - విజయవంతంగా ఎక్స్‌పోశాట్ ప్రయోగం

కొత్త సంవత్సరం ప్రారంభం వేళ షార్ మరో అరుదైన ఘనత సాధించింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ-58 రాకెట్ ప్రయోగం సక్సెస్ అయింది. సరిగ్గా 9.10 గంటలకు పీఎస్ఎల్వీ సీ-58 నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. దీని ద్వారా అంతరిక్ష రహస్యాల కోసం ఎక్స్‌ఫోశాట్ రూపకల్పన. టెలిస్కోప్‌లా పనిచేస్తూ ఖగోళంలో బ్లాక్ హెూల్స్, పాలపుంతలు, ఎక్స్ రే కిరణాలపై పరిశోధనకి ఉపయోగపడుతుంది.





**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** కొత్త సంవత్సరం ప్రారంభం రోజున పీఎస్ఎల్వీ సిరీస్‌లో 60వ ప్రయోగం సక్సెస్ అయింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ-58 రాకెట్ ప్రయోగానికి ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంటడౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం రోజు పీఎస్ఎల్వీ సీ-58 నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. కౌంట్ డౌన్ ప్రక్రియ 25 గంటల పాటు కొనసాగనుంది. 418 కిలోలు బరువు ఉండే ఎక్స్‌ఫోశాట్, కేరళ యూనివర్శిటీ విద్యార్థులు రూపొందించిన విఐవై నానాశాట్‌లని శాస్త్రవేత్తలు రోదసీలోకి పంపారు. భూ ఉపరితలానికి 650 కి.మీ ఎత్తులోని వృత్తాకార కక్ష్యలోకి శాటిలైట్లను పంపేలా డిజైన్ చేశారు. అంతరిక్ష రహస్యాల కోసం ఎక్స్‌ఫోశాట్ రూపకల్పన. టెలిస్కోప్‌లా పనిచేస్తూ ఖగోళంలో బ్లాక్ హెూల్స్, పాల పుంతలు, ఎక్స్ రే కిరణాలపై పరిశోధనకి ఉపయోగపడుతుంది. ఎక్స్‌ఫోశాట్ జీవితకాలం అయిదేళ్లు. అంతరిక్షంలోని 50 కాంతి పుంజాలను ఈ ప్రయోగం ద్వారా పరిశీలిస్తారు. ఈ కాంతిపుంజాల్లో బ్లాక్‌హెూల్, ఎక్స్‌రే జంట నక్షత్రాలు, యాక్టివ్‌గా ఉన్న పాలపుంత కేంద్రకాలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్‌నోవాల అవశేషాలు ఉన్నాయి. వాటిని ఈ శాటిలైట్ పరిశీలిస్తుంది. ఈ రాకెట్‌లో 480 కేజీల ఎక్స్‌పో శాట్ శాటిలైట్ ఉంది. దీన్ని రాకెట్ భూమికి 500 నుంచి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలో ప్రవేశపెడుతుంది. ఎంతో తీక్షణమైన ఎక్స్ కిరణాల అధ్యయనానికి మొదటిసారిగా ఇస్రో ఈ పోలారిమెట్రి మిషన్ చేపడుతోంది. ఈ శాటిలైట్ 5 ఏళ్లు పనిచేస్తుంది. ప్రయోగం తరువాత 21 నిమిషాలకు ఎక్స్ పోశాట్ నిర్ణీత కక్షలోకి చేరుకుంది. రాకెట్ లోని నాలుగో స్టేజ్ అయిన పీఎస్ 4 అక్కడి నుంచి దిగువ కక్ష్యకు వస్తుంది. ఇస్రో 2024లో చేసిన తొలి ప్రయోగం సక్సెస్ కావటంతో శాస్త్రవేత్తలను పలువురు ప్రముఖుల అభినందించారు.

### ఈ ఏడాదిలో నెలకో మిషన్‌తో దూసుకుపోతాం



మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించింది ఇస్రో. ఈ ప్రయోగం సక్సెస్‌పై ఇస్రో చీఫ్ సోమనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. కొత్త ఏడాదిని ఇలా మొదలు పెట్టినందుకు చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. ముందు ముందు ఇంకెన్నో సాధిస్తామని స్పష్టం చేశారు. పీఎస్ఎల్వీ సీ-58 ఎక్స్‌పోశాట్ మిషన్ పూర్తైన తరవాత అందరినీ ఉద్దేశించి మాట్లాడారు సోమనాథ్. "పీఎస్ఎల్వీ సీ-58 ప్రయోగంతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో మరి కొన్ని కీలక ప్రాజెక్ట్‌లు చేపడతాం. పీఎస్ఎల్వీ సీ-58 ఎక్స్‌పోశాట్ శాటిలైట్‌ని సరైన కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ఏడాదిలో మొత్తం 12 నెలల్లో 12 మిషన్స్‌ని చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మా సామర్థ్యాన్ని బట్టి ఈ లక్ష్యాన్ని ఇంకా పెంచుకుంటాం. టెస్టింగ్ అంతా అనుకున్న సమయానికి జరిగితే కచ్చితంగా అనుకున్నది సాధిస్తాం. మొత్తంగా ఏడాది కాలంలో 12-14 మిషన్స్ చేపట్టాలనుకుంటున్నామన్నారు. ఇదే సమయంలో ఆదిత్య-%ూ%1 మిషన్‌కి సంబంధించిన అప్‌డేట్ కూడా ఇచ్చారు సోమనాథ్. జనవరి 6 సాయంత్రం 4 గంటల సమయానికి అది లాగ్ రేంజ్ పాయింట్ కి చేరుకుంటుందని వెల్లడించారు. చంద్రయాన్-3 విజయం సాధించడంపైనా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సక్సెస్‌తో టీమ్‌కి చాలా ధైర్యం వచ్చిందని,భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. దాదాపు 14 రోజుల పాటు నిర్విరామంగా పని చేసిన రోవర్ ఇప్పుడు స్లీప్‌మోడ్‌లోకి వెళ్లిపోయిందని దాన్ని కదిలించే ప్రయత్నం కూడా చేయద్దనుకుంటున్నామని తెలిపారు. కొన్ని సాంకేతికత కారణాల వల్ల రోవర్ స్లీప్‌మోడ్‌లోకి వెళ్లినట్టు వివరించారు. కానీ 14 రోజుల్లో సేకరించిన డేటాని సరైన విధంగా వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన తొలి రోజే ఇస్రో అద్భుతాన్ని చేసింది. భారత్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రపంచదేశంలోని అమెరికా తర్వాత మరో దేశం చేయని సాహసాన్ని చేసింది. బ్లాక్‌హెూల్ పరిశోధ కోసం ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఎక్స్‌పోశాట్ శాటిలైట్‌ను ఉదయం 9.10నిమిషాలకు శ్రీహరి కోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. ప్రయోగం మొదటి నుంచి అనుకున్న లక్ష్యం దిశగా పీఎస్ఎల్‌వీ సీ 58 దూసుకెళ్లింది. ఈ వాహకంతో ఎక్స్‌పోశాట్‌తోపటు మరో పది ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది.

## తక్కువ దూరంతోనే
# ఎయిర్ పోర్టుకు మెట్రో
### - కొత్త రూట్స్ చెప్పిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎయిర్‌పోర్ట్ మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయట్లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మెట్రో దూరం తగ్గిస్తామని చెప్పారు. బీహెచ్‌ఈఎల్ నుంచి విమానాశ్రయానికి 32 కి.మీ దూరం ఉంటుందన్నారు. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రో మార్గం ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట వద్ద విమానాశ్రయానికి వెళ్లే మెట్రో లైన్ కి లింక్ చేయనున్నట్లు సీఎం చెప్పారు. అవసరమైతే మియాపూర్ రామచంద్రపురం, మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామన్నారు సీఎం రేవంత్. తాము కొత్తగా ప్రతిపాదించబోతున్న మెట్రో కారిడార్లు గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఖర్చుతో పోలిస్తే తక్కువ ఖర్చుతోనే పూర్తవుతాయని రేవంత్ తెలిపారు. ఫార్మాసిటీ, రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య జీరో కాలుష్యంతో ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు సీఎం రేవంత్. ప్రత్యేక కస్టర్ల వద్ద పరిశ్రమల్లో పనిచేసే వారికి ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్మికులు హైదరాబాద్ వరకు రాకుండా అక్కడే అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. యువతకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన సంస్థలు, ప్రముఖ పారిశ్రామికవేత్తల ద్వారా శిక్షణ ఉంటుందన్నారు. ఈ నైపుణ్యాలకు సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని సీఎం రేవంత్ తెలిపారు. మరోవైపు, 100 పడకల ఆస్పత్రి ఉన్న వైద్యశాలలో నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు సీఎం రేవంత్. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని 6లో

## హైదరాబాద్ అంటే
# నుమాయిష్ ఎగ్జిబిషన్
### - ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ హామీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాంపల్లి మైదానంలో ఏర్పాటు చేసిన నుమాయిష్ ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ హైదరాబాద్ అంటేనే చార్మినార్, ట్యాంక్‌బండ్, నాంపల్లి ఎగ్జిబిషన్ గుర్తొస్తాయని తెలిపారు. నుమాయిష్‌లో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వ్యాపారవేత్తలందరూ పాల్గొంటారని చెప్పారు. ఎన్నో కళలకు సంబంధించిన వస్తువులు కూడా ఇక్కడ ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నుమాయిష్ కమిటీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు ప్రభుత్వం నుంచి పూర్తి తోడ్పాటు అందిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ ఎగ్జిబిషన్ కమిటీలో మహిళల ప్రాతినిధ్యం ఎంతో అభినందనీయమని, పారిశ్రామిక రంగంలో మహిళలకు మరింత 6లో

## జనంలోకి జగన్
### - జనవరి 21 నుంచి ఎన్నికల వరకు పర్యటన.?

6లో



## ఫుల్ కిక్కు
### - నెల రోజుల్లో రూ. 4 వేల 274 కోట్ల మద్యం అమ్మకాలు


6లో



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మద్యం ఏరులై పారుతోంది. 2023 కు సంబంధించి డిసెంబర్ లో భారీగా లిక్కర్ అమ్మకాలు జరిగాయి. గత 31 రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా 4 వేల 274 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగినట్లు అబ్కారీ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 29, 30, 31 6లో

## జపాన్‌లో 7.6 తీవ్రతతో
# భారీ భూకంపం
### - పశ్చిమ తీరంలో హై అలర్ట్

- ఉత్తర మధ్య జపాన్‌లో సంభవించిన భూకంపం
- పశ్చిమ తీరంలోని ప్రాంతాలకు సునామీ వార్నింగ్
- 5 మీటర్ల ఎత్తుకు అలలు ఎగిసిపడే ప్రమాదం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జపాన్‌లో కొత్త ఏడాది మొదటి రోజున భారీ భూకంపం సంభవించింది. ఉత్తర మధ్య జపాన్‌లో రిక్టర్ స్కేల్2పై సోమవారం 7.6 తీవ్రతతో భూకంపం చోటుచేసుకున్నట్టు ఆ దేశ అధికారిక మీడియా ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. భూకంపంతో పశ్చిమ తీరానికి జపాన్ వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీచేసింది. జపాన్ వాతావరణ సంస్థ పశ్చిమ తీర ప్రాంతాలైన ఇషికావా, నీగాటా, టొయామా ప్రిఫెక్చర్లకు సునామీ ముప్పు ఉందని 6లో

## సీఎం జగన్‌కు అంగన్వాడీల
# అల్టిమేటం

- 21వ రోజుకు చేరిన అంగన్వాడీ వర్కర్ల సమ్మె
- కొత్తఏడాది వేళ ముగ్గులు వేసి వినూత్న నిరసన
- జీతాల పెంపుపై జగన్ బటన్ నొక్కాలని డిమాండ్

6లో



## బీఆర్ఎస్ వర్కింగ్
# ప్రెసిడెంట్‌గా హరీష్.?
### - కేటీఆర్‌కు కొత్త బాధ్యతలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్టీ పరంగా కీలక మార్పులకు మాజీ సీఎం కేసీఆర్ సిద్ధం అవుతున్నారు. లోక్ సభ ఎన్నికలు త్వరలో జరగనుండటంతో ఈ దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ తెలంగాణలో ఎదుగుతున్న క్రమంలో కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన దూకుడుగా వ్యవహరించేలా కార్యాచరణ సిద్ధం చేసారు. పార్టీలో కీలక పదవుల్లో మార్పులు తప్పవనే సంకేతాలు ఇస్తున్నారు.

### కేసీఆర్ కొత్త లెక్కలు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మరో మూడు నెలల కాలంలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రభావం లోక్ సభ పైన ఉంటుందని కేసీఆర్ అంచనా వేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా పోషించేలా సూచనలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పుంజుకోవటంతో పార్టీ తిరిగి లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటకపోతే నష్టం తప్పదనే అభిప్రాయంతో ఉన్నారు. దీంతో..లోక్ సభ ఎన్నికల అభ్యర్దుల ఎంపిక పైన కసరత్తు ప్రారంభించారు. లోక్ సభ ఎన్నికల్లో బలం చాటకుంటే బీఆర్ఎస్ నుంచి జంపింగ్స్ పెరుగుతాయనే 6లో

# జగన్ ఖలేజాను టెస్ట్ చేయనున్న 2024

## - ఈ సవాళ్లను ఎలా ఎదుర్కుంటారో.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** 2024లోకి వచ్చేశాం. 2023లో మిగిల్చిన ఎన్నో మెమొరీస్‌ను గుర్తు చేసుకొన్ని కొత్త ఆశలతో మరింత మంచి జరగాలన్న ఆకాంక్షతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాం. ఈ సంవత్సరం ఎన్నో విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోట్ల మంది ఆశిస్తున్నారు. సామాన్యులకు ఎన్ని ఆశలు ఆశయాలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలకు మాత్రం 2024 మరిచిపోలేని సంవత్సరంగా మిగిలిపోనుంది.

### ఏపీ రాజకీయాలు పీక్స్..

2024 తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలకు పెద్ద పరీక్ష పెట్టబోతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇది మరింత టెన్షన్ పెట్టనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు లిట్మస్ టెస్టుగానే చెప్పువచ్చు. జరగబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారుతున్నాయి. అందుకే వ్యూహ ప్రతివ్యూహాలతో ఇప్పటికే రాజకీయాన్ని పీక్స్‌కు తీసుకెళ్లారు.

### జగన్ లిట్మస్ టెస్ట్..

అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీకి 2024 ఎప్పటికీ మర్చిపోలేని ఏడాదిగా మారిపోనుంది. ప్రస్తుతం అధికారంలో ఉంటూ సంక్షేమ జపం చేస్తున్న ఆ పార్టీ రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించాలని చూస్తోంది. 2023లోనే ఎన్నికల వ్యూహాన్ని అమలు చేసిన జగన్ దాన్ని మరింత స్పీడ్‌గా తీసుకెళ్లనున్నారు. ఇవాళ్టి నుంచి మూడువేల రూపాయల పింఛన్ ఇస్తున్నారు. మాట తప్పడం లేదు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం ఇంతకంటే సంక్షేమ పాలన ఎవరు ఇస్తారంటూ ప్రచారం షురూ చేసిందా పార్టీ.

### క్లీన్ స్వీప్ చేయాలని ప్లాన్..

2019 ఎన్నికల్లో 151 సీట్లలో విజయం సాధించిన వైఎస్ఆర్‌సీపీ ఈసారి 175కి 175 సీట్లలో విజయం సాధించి దేశ చరిత్రలోనే కొత్త చరిత్రను రాయాలని ప్లాన్స్ వేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న బలాబలాలను ఎప్పటికప్పుడు సర్వేల రూపంలో తెప్పించుకుంటున్న జగన్.. అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించారు. ప్రజల్లో వ్యతిరేకత ఉన్న వారిని మొహమాటం లేకుండా తప్పిస్తున్నారు. సీటు ఇవ్వలేమని చెప్పేస్తున్నారు. అధికారంలోకి వస్తే వేరే పదవులు ఇస్తామంటూ బుజ్జగిస్తున్నారు.

### సీట్ల మార్పుతో అసంతృప్తి..

ప్రస్తుతానికి గుంటూరు జిల్లాలో 11 మందిని మార్చి మొదటి విడత సంస్కరణకు శ్రీకారం చుట్టారు జగన్. ఇప్పుడు మరికొన్ని జిల్లాలపైవిస్తృతంగా కసరత్తు చేస్తున్నారు. 11 సీట్ల మార్పుతో వచ్చిన అసంతృప్తిని ఇంత వరకు పార్టీ పరిష్కరించలేదు. ఇప్పుడు మరికొందర్ని మార్చేస్తున్నారంటూ వస్తున్న ప్రచారంతో రోజురోజుకు అసంతృప్తులు పెరిగిపోతున్నారు. ఇది పార్టీకి పెద్ద తలనొప్పిగా మారుతోంది. దీన్ని ఎలా ఎదుర్కొని అభ్యర్థులను గెలిపించుకుంటుందో పార్టీకి పెద్ద సవాల్.

### ఉద్యోగుల డిమాండ్లు..

సంక్షేమమే ప్రధాన అజెండా అంటూ పాలిస్తున్న వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని అభివృద్ధి సంగతి, ఉద్యోగాలు, పరిశ్రమలు ఎక్కడా అంటూ ప్రతిపక్షం ప్రశ్నిస్తోంది. ఒకటో తేదీకి జీతాలు వేయండి మహాప్రభో అంటూ ప్రభుత్వ ఉద్యోగులు వేడుకుంటున్నారు. కొన్ని నెలల నుంచి జీతాలు రావడం లేదని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర ఉద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. రోడ్లు సరిగా లేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల టైంలో సమస్యలన్నీ చుట్టుముడుతున్నాయి. వీటిని పరిష్కరించుకొని ఎన్నికల నాటికి క్లియర్ చేసుకొని వెళ్లడం జగన్ ముందున్న మరో సవాల్.

### వ్యూహాల సవాళ్లు..

కూటమితో అతి పెద్ద సవాల్ కూడా ఎదుర్కుంటున్నారు జగన్. టీడీపీ జనసేన కూటమిగా ఏర్పడిన తర్వాత ఏపీలో రాజకీయం మరింత హాట్‌హాట్‌గా మారింది. ఈ రెండు పార్టీలు ఉమ్మడిగా



ప్రజల ముందుకు వెళ్తున్నాయి. మొన్న వైజాగ్‌లో బహిరంగ సభ తప్ప వేరే కార్యక్రమం చేయలేదు. ఈ వారం నుంచి చంద్రబాబు, లోకేష్, పవన్ వేరువేరుగా ప్రజల్లోకి వెళ్లనున్నారు. ఉమ్మడి సమావేశాలు కూడా ఏర్పాటు చేయబోతున్నారు. అక్కడి నుంచి వచ్చే ప్రశ్నలు, రాజకీయ ఎత్తుగడలను ఎదుర్కొని ఎన్నికల పద్మవ్యూహాన్ని ఛేదించడం జగన్‌కు ఉన్న మరో ఫజిల్.

### బాణం నుంచి ప్రమాదం..

అన్నింటి కంటే ఇంకో పెద్ద సమస్య జగన్‌ను వెంటాడనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఏపీ పీసీసీ చీఫ్ అయితే మాత్రం జగన్ మరింత ఇరకాటంలో పడతారని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతానికి ఇది ప్రచారమే అయినా ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రాబోతోంది. సొంత సోదరి ప్రత్యర్థి పార్టీలో ఉంటూ విమర్శలు చేస్తుంటే జగన్ ఎలాంటి వ్యూహాన్ని అమలు చేస్తారనే ఆసక్తి అందరిలో ఉంది.

# చేసినపాపాలే..శాపాలై..

**విజయవాడ :** ఏపీలో అధికార వైఎస్సార్సీపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు సాధారణ ప్రజానీకంలో సైతం ఆసక్తి కలిగిస్తున్నాయి. పలు నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పు, స్థాన చలనం, కొత్తవారికి సీట్లు అంటూ పూటకో ప్రచారం జరగడం అందరినీ ఆకర్షిస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 151మంది ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి గెలిచారు. నాలుగున్నరేళ్ల తర్వాత వారిలో మూడో వంతు మందికి ఖచ్చితంగా స్థాన చలనం, సీటు దక్కకపోవడం వంటి కష్టాలు ఎదురయ్యాయి. దీనికి ఎమ్మెల్యేల స్వీయ తప్పిదాలే కారణంగా కనిపిస్తోంది. అసంతృప్తి ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధుల్లో చాలా మంది అధికారంలో ఉన్న నాలుగేళ్లలో ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు ఎవరికి వారు సొంతంగా అనుచరుల్ని ఏర్పాటు చేసుకుని అందినకాడికి సంపాదించుకునే పనిలో నిమగ్నమై నియోజక వర్గాలను పట్టించుకోవడం మానేశారు. ప్రధానం పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున అసంతృప్తి మూటగట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు అసంతృప్తి ఎదుర్కొంటున్న నియోజక వర్గాల్లో సమస్యలు ఒకే తరహాలో ఉంటున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి లేకపోవడం, సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కావడం, రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస సౌకర్యాల విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ తీసుకోకపోవడం వారికి శాపాలుగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ఎమ్మెల్యేలు నియోజక వర్గాలను తమ సామంత రాజ్యాలుగా భావించారు. టౌన్‌ప్లానింగ్, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ అనుమతులతో సంబంధం లేకుండా సొంత ఇల్లు కట్టుకోవాలంటే ఎమ్మెల్యే అనుచరులకు కప్పం కట్టుకోవాల్సిన పరిస్థితులు కల్పించారు. ప్రైవేట్ సైన్యాలను ఏర్పాటు చేసుకుని అందినంత వసూలు చేశారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో మధ్య తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే భయపడే పరిస్థితులు కల్పించారు. ఇంటి ముందు నిర్మాణ సామాగ్రి కనిపిస్తే బలవంతపు వసూళ్లు సాధారణం అయిపోయాయి. ఎమ్మెల్యేలకు కీలక అనుచరులుగా ఉన్న కార్పొరేటర్లు వారి చెప్పు చేతల్లో ఉండే చోటా నాయకులతో ఈ వసూళ్ల దందా నడిపించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఎమ్మెల్యేలను పూర్తి స్థాయిలో అదుపాజ్ఞల్లో ఉంచారు. వాలంటీర్లతో కూడిన సచివాలయ వ్యవస్థ, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండా పోతోందని చాలా మంది గగ్గోలు పెట్టారు. వాలంటీర్లను తమకు అనుసంధానించాలని ఒత్తిడి చేయడంతో చాలా చోట్ల ఎమ్మెల్యేల పతనం ప్రారంభమైంది. కోవిడ్ తర్వాత చాలా నియోజక వర్గాల్లో ప్రైవేట్ దందాలకు ప్రజాప్రతినిధులు తెరతీశారు. ఇక నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ కోసం పనిచేసిన వారిని కాకుండా తమ అక్రమాలకు అండగా నిలిచే వారికి పెద్ద పీట వేశారు. చివరకు దేవాలయాల పాలకమండళ్లలో సైతం రౌడీషీటర్లు, క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారు, కాల్ మనీ వ్యాపారులకు కొంతమంది అవకాశం కల్పించారు. ఇలాంటి తప్పిదాలన్నీ ఎమ్మెల్యేలకు చుట్టుకున్నారు. ఎన్ని సర్వేలు చేసినా వారికి గెలిచే అవకాశాలు లేవని తేలడంతో కొత్త ముఖాలతో ఎన్నికలకు వెళ్లేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది. 2019 ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు స్థానికంగా బలం లేకపోయినా, వైసీపీ హవాలో గెలిచిన వారే కావడంతో ఈ సారి కూడా అలాంటి అదృష్టమే వరిస్తుందని వైసీపీ భావిస్తోంది. ఇది ఎంతమేరకు ఫలిస్తుందో చూడాలి. దీంతో పాటు సామాజిక సమీకరణలు, ఓటు బ్యాంకుల ఆధారంగా నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తోంది. ఇదే విజయాన్ని చేకూరుస్తుందని వైసీపీ విశ్వాసంతో ఉంది.

# వైసీపీ జాబితా టెన్షన్..

**- ఇంకా ఉంది**

**విజయవాడ :** వైఎస్ఆర్‌సీపీలో అభ్యర్థుల కసరత్తు జరుగుతోంది. డిసెంబర్ 31లోపు 50 మంది ఇంచార్జుల మార్పుతో రెండో జాబితా వస్తుందని వారంతా.. ఒకటో తేదీ నుంచి పెన్షన్ కానుక పంపిణీతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభిస్తారని నాలుగు రోజులుగా చెబుతున్నారు. కానీ ఆ జాబితా మాత్రం విడుదల కాలేదు సరి కదా.. మెల్లగా పాత అభ్యర్థులకే టిక్కెట్లు ఖరారు చేస్తున్నట్లుగా సమాచారం ఇస్తున్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దన్న సంకేతాలు పంపుతున్నారు. దీంతో వైఎస్ఆర్‌సీపీలో మళ్లీ యూటర్న్ నిర్ణయాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అభ్యర్థుల మార్పుపై సీఎం జగన్ పునారాలోచిస్తున్నారని.. మారుతున్న రాజకీయంతో పాటే వ్యూహాలను కూడా మార్చుకోవాలనుకుంటున్నారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి షర్మిల అధ్యక్షురాలు కావడం ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఇటీవల ఏపీ కాంగ్రెస్ నేతలందర్నీ పిలిపించుకున్న హైకమాండ్ దాదాపుగా ఇదే సందేశాన్ని ఇచ్చింది.

ఇక లాంఛనంగా షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ బాధ్యతలను తీసుకోవడమే మిగిలింది. అప్పుడే షర్మిల వల్ల ఎవరికి నష్టం అన్నదానపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఎవరికి నష్టమో.. ఆ పార్టీ అగ్రనేతలకు బాగా తెలుసు. అందుకే షర్మిల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి కడప నుంచి పార్లమెంట్ కు పోటీ చేస్తానని సంకేతాలు పంపుతున్నారు. అదే సమయంలో క్రిస్మస్ పండుగకు టీడీపీ ముఖ్య నేతలకు ఎప్పుడూ లేని విధంగా గిఫ్టులు పంపారు. ఇవన్నీ రాజకీయంగా వ్యూహాత్మకంగా జరుగుతున్న పరిణామాలే. షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే. దళిత, మైనార్టీల్లో ఓ పది శాతం మంది కాంగ్రెస్ వైపు మళ్లినా అది ఎవరికి డ్యామేజ్ జరుగుతుందనేదానిపై రాజకీయవర్గాలకు భిన్నాభిప్రాయాలు లేవు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత కూడా ఉండదు. టిక్కెట్ రాదని తెలిసి వైసీపీకి గుడ్ బై చెప్పేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే తాను షర్మిల వెంట నడుస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిక ఖాయమని ఆయన నిర్ధారణకు రావడంతోనే ఈ ప్రకటన చేశారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక జగన్మోహన్ రెడ్డి టిక్కెట్లు నిరాకరిస్తున్న వారిలో ఎక్కువ మంది వైసీపీలో ఉండే అవకాశం లేదు. ఎందుకం?ట.. టిక్కెట్లు పొందే నేతలు తమను రాజకీయంగా నిర్వీర్యం చేయాలని అనుకుంటారు.

పార్టీని వీడటం తప్ప మరో మార్గం లేదు. వీరందరికీ టీడీపీ, జనసేనల్లో చాన్స్ దొరకదు. కానీ షర్మిల వల్ల కాంగ్రెస్ పార్టీలో చోటు దొరుకుంది. అంటే .. బలమైన అభ్యర్థుల కొరత కూడా తీరుతుంది. ఇలాంటి వారంతా వైసీపీ క్యాడర్ ను తీసుకుని కాంగ్రెస్ పార్టీకి వెళ్తారు. ఇంచార్జుల్ని మార్చే విషయంలో సీఎం జగన్ ముందు ఈ అతి పెద్ద సమస్య వచ్చి పడింది. వైసీపీ పై సీఎం జగన్‌కు పూర్తి స్థాయిలో పట్టు ఉందని ఎక్కువ మంది నమ్ముతారు. ఆయన చెప్పిందే వేదం అని భావిస్తారు. అదే నిజం కూడా. కానీ అధికారంలో ఉండే ఏ పార్టీ అధ్యక్షుడికైనా ఆ పవర్ ఉంటుంది. ఎన్నికలకు ముందు.. పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్న ప్రచారం ఉన్నప్పుడు తమ డిమాండ్లపై ఏ మాత్రం తేడా వచ్చినా.. ధిక్కారం వినిపిస్తారు. అలాంటివి ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. జగన్ తరపున వైఎస్ఆర్‌సీపీ వ్యవహారాలను చక్కబెట్టే టాప్ ఫోర్ నాయకుల్లో ఒకరు అయిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి సోదరుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన తిరుగుబాటు దీనికి నిదర్శనం. ఉత్తరాంధ్ర నుంచి అవకాశం రాని నేతలంతా అదే బాటలో ఉండనున్నారు. చివరికి రాయలసీమ నుంచి కూడా ధిక్కారం వినిపించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. పెనుమలూరు ఎమ్మెల్యే పార్థసారధి సీఎం జగన్ తనను నమ్మలేదంటూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాజకీయ పార్టీల్లో ఒక్క సారి అంటుకుంటే.. అది దావాలనం అవుతుంది. ఎదురుగా షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే.. ఇక కట్టు తెగిపోతుందన్న అంచనాలు వస్తాయి. ఇది వైసీపీ అగ్రనాయకత్వాన్ని వెనక్కి లాగుతున్న రెండో అంశ?టీడీపీ - జనసేన పొత్తులు పెట్టుకోవడంతో ఏపీ రాజకీయ సెంటిమెంట్ చాలా వరకూ మారిపోయింది. పవన్ కల్యాణ్ ను పదే పదే టార్గెట్ చేసి ఆయనను టీడీపీతో కలిసేలా పరిస్థితులు కల్పించింది వైసీపీ నాయకులేనన్న సెటైర్లు ఉన్నాయి. అసలు కలిసిపోయిన తర్వాత దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయమనే సవాళ్లను చేస్తున్నారు. ఇలాంటివి రాజకీయాల్లో.. వేరే అర్థాలకు కారణం అవుతాయి. ఇప్పుడు బీజేపీ కూడా వైసీపీకి వ్యతిరేక కూటమిలో చేరనుందేన్న ప్రచారం జరుగుతోంది. బీజేపీ .. వైసీపీ వ్యతిరేక కూటమిలో ఉంటే తమకు ఎంత నష్టం జరుగుతుందో వైసీపీ పెద్దలకు బాగా తెలుసు. గత ఎన్నికల సమయంలో బీజేపీతో పొత్తు లేకపోయినా.. టీడీపీని ఓడించడానికి బీజేపీ కావాల్సిన సహకారం అందించింది. అందుకే చంద్రబాబు పదవి కాలం ముగియక ముందే .. ఈసీ ద్వారా ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని సీఎస్‌గా నియమించుకుని రెండు నెలల ముందుగానే పాలనను పరోక్షంగా తమ చేతుల్లోకి తెచ్చుకోగలిగారు. ఈ సారి బీజేపీ టీడీపీ, జనేసన కూటమికి సహకరిస్తే.. అంత కంటే ఘోరమైన పరిస్థితి వైసీపీకి ఎదురయ్యే అవకాశం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

ఈ రాజకీయ పరిణామాలన్నింటినీ విశ్లేషించుకున్న వైఎస్ఆర్‌సీపీ పెద్దలు ఇంచార్జులు మార్పు అనే వ్యూహంపై వెనక్కి తగ్గాని నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది. మైలవరం నుంచి వసంత కృష్ణప్రసాద్ ను మార్చేస్తామని ముందుగా నిర్ణయించారు. వేరే చోట నుంచి పోటీ చేయాలని సూచించారు. కానీ ఆయన తాను అసలు పోటీ చేయనని చెప్పి వెళ్లిపోయారు. సీఎంవో పిలిచినా రాలేదు. కానీ మళ్లీ మైలవరంలోనే పోటీ చేసేందుకు చాన్సిస్తామని చెబితేనే వచ్చారు. ఇప్పుడు ఆయనకే టిక్కెట్ ఖరారు చేశారు. అలాగే బాలినేని శ్రీనివాస రెడ్డి , రోజా , అంబటి రాంబాబు సహా కీలక నేతలందరి పేర్లు మార్పు జాబితాలోకి వచ్చినా మళ్లీ తప్పించారు ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గాలను మార్చారు. ఇందులో అటూ ఇటూ తిప్పిన వారు కాకండా నికరంగా ముగ్గురికే టిక్కెట్ నిరాకరించారు. ఇక మహా అయితే మరో పది మందికి మాత్రమే టిక్కెట్ నిరాకరిస్తారని.. సిట్టింగ్‌లకే చాన్సిస్తారని వైసీపీ వర్గాలు ప్రచారం ప్రారంభించాయి. మొత్తంగా కసరత్తు పేరుతో వైసీపీలో చిచ్చు పెట్టుకోవడం తప్ప.. పెద్దగా మార్పులేమీ ఉండవని వైసీపీ వర్గాలు ఇప్పుడు గట్టిగా నమ్ముతున్నాయి.

# జగిత్యాలలో వరుసగా దొంగతనాలు

**- పోలీసుల నిఘా వైఫల్యం - భయాందోళనలో ప్రజలు**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో వరస దొంగతనాలు ప్రజలను భయాందోళన గురి చేస్తున్నాయి ఇటీవల సెల్ పాయింట్ లో మరియు ఇండ్ల లో జరిగిన దొంగతనలల్లో భారీగా దోచుక పోయినట్టు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ చోరీ ల బాధితులు చాలా నష్టపోయారు, న్యాయం చేయండి మహాప్రభో అనిపోలీసులను వేడుకుంటున్నారు. అయినా వారి చర్యలు తూ,తూ మంత్రం గానే ఉన్నాయి, రాత్రులు పూర్తి స్థాయిలో అన్ని కాలనీలు, గస్తీ తిరగాల్సిన పోలీసులు సరిగా విధులను నిర్వహించక కాలనీలపై శ్రద్ధ పెట్టక పోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయి. రక్షక భటుల నిర్లక్ష్యమే దొంగతనాలకు కారణమవుతుంది. ఇలాగే మళ్ళీ మళ్ళీ దోపిడీ లు పునరావృతం అయితే మరింత మంది ప్రజల ఇండ్లు కొల్ల గొట్టే అవకాశం ఉంది,అని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ స్పందించి రాత్రులు ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు ,ఇలాగే మళ్ళీ మళ్ళీ దోపిడీ లు పునవృతం అయితే మరింత మంది ప్రజలు ఇండ్లు కొల్ల గొట్టే అవకాశం ఉంది అని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జిల్లా ఎస్పీ స్పందించి రాత్రులు ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




జగిత్యాల(ప్రశ్న న్యూస్) నూతన సంవత్సరం 2024 సందర్భంగా జిల్లాలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తి స్థాయి కార్య నిబద్ధతను ప్రదర్శించుటకు ఎంతో దోహద పడింది. ఈ నూతన సంవత్సరం కూడా జిల్లా పోలీస్ సిబ్బంది అదేశైలిలో వారి వారి విధులను నిర్వర్తిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించి, బేసిక్ పోలీస్ వింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. కొత్త సంవత్సరపు సందర్భంగా జిల్లా పోలీస్ యొక్క అన్ని విభాగాలలో అన్ని స్థాయిలలో అదికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతవంతంగా నిర్వహించడం లో కృషి చేసిన అదికారులను ,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది జిల్లా ఎస్పీ కి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు .ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,త్రిబుల్ రైడింగ్, అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడిపిన పలు వాహనాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 60 మంది పట్టుబడడం జరిగిందని తెలిపారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదికారులు,సిబ్బంది ని బృందాలు గా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు భీమ్ రావు ,జనార్దన్ రెడ్డి ,డీఎస్పీలు రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, వెంకట స్వామి, సురేష్ ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఆర్ ఐ లు జానీమీయ, రామక్రిష్ణ, వేణు సీఐ లు, ఎస్సైలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న

# డాక్టర్ ఎండి. మోయిన్ పాషా



**మంథని (ప్రశ్నన్యూస్ )** మండలంలోని లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్ తనయుడు డాక్టర్ ఎండీ. మోయిన్ పాషా కల్వచర్ల నుండి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యంలో రాఘవపూర్ ప్రధాన రహదారి వద్ద యాక్సిడెంట్ జరిగి రోడ్డు ప్రక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న వ్యక్తులను గమనించి వారి వద్దకు వెళ్లి వాళ్లకు మంచినీళ్లు తాగించి జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకుని అంబులెన్స్ కు ఫోన్ చేసి వారిని హాస్పిటల్ కు పంపించి మానవత్వం చాటుకున్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు డాక్టర్ ఎండి. మోయిన్ పాషా పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గోదావరి జిల్లాల క్లీన్ స్వీపే...లక్ష్యం

**కాకినాడ :** ఉభయగోదావరి జిల్లాల విషయంలో పవన్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వైసీపీకి ఒక్క సీటు కూడా రాకూడదని భావిస్తున్నారు. టిడిపి, జనసేన మధ్య ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఒక్క సీటు కూడా జార విడవకూడదు అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం ముఖ్యమని సూచిస్తుండడం విశేషం.

కాకినాడలో పార్టీ శ్రేణులతో గత మూడు రోజులుగా సమావేశం అయ్యారు. జనవరి 3 తరువాత మళ్లీ ఈ సమీక్షలను కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ఉభయగోదావరి జిల్లాలో కీలకం. అందుకే ఈ జిల్లాల్లో వైసీపీకి కనీస ప్రాతినిధ్యం బ కాకపోవడం దక్కకూడదని పవన్ భావిస్తున్నారు. టిడిపితో కలిసి పకడ్బందీగా అడుగులు వేస్తే ఇది సాధ్యమని పవన్ అంచనా వేస్తున్నారు. రెండు వరాల కిందట మంగళగిరిలో ఉభయగోదావరి జిల్లాల నేతలతో పవన్ సమావేశమయ్యారు. ఇప్పుడు కాకినాడ వేదికగా నియోజకవర్గాల రివ్యూకు శ్రీకారం చుట్టారు. కేవలం జనసేన పరిస్థితిని తెలుసుకోవడమే కాదు.. టిడిపి తో ఎలా కలిసి ముందుకు వెళ్లాలి అన్నదానిపై పార్టీ శ్రేణులతో చర్చించారు. కాకినాడ లోక్సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో విడివిడిగా మాట్లాడారు. పార్టీ బలాబలాలతో పాటు టిడిపి నేతలతో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. న్యాయవాదులు, వైద్యులు, నియోజకవర్గ ప్రముఖులతో పవన్ సమావేశమయ్యారు.

వారి సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన బలంగా ఉంది. ఇది అధికార పార్టీకి సైతం కలవరపాటుకు గురి చేసే అంశం. అందుకే తెలుగుదేశం పార్టీతో పొత్తు విచ్చిన్నానికి ఎంతలా ప్రయత్నాలు చేయాలో.. ఆ పార్టీ అంతగా చేస్తుంది కూడా. సీట్ల సర్దుబాటు, ఓట్ల బదలాయింపు సమయంలో రెండు పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుంది. అందుకే పవన్ ఈ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రెండు పార్టీల మధ్య పొత్తు ఎందుకు? సీట్ల సర్దుబాటు వద్ద తలెత్తే అంశాలు ఏమిటి? ఓట్ల బదలాయింపు ఎలా జరగాలి? అనే అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అందుకే కాకినాడలో మూడు రోజుల పాటు బస చేసి నియోజకవర్గాల రివ్యూలు జరిపారు. జనవరి 3 తర్వాత మరో మూడు రోజులు పాటు ఈ సమీక్షలను కొనసాగించనున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉభయగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా వైసిపి గెలవకుండా చేయాలన్నదే పవన్ నిర్ణయం. పవన్ దూకుడు చూస్తుంటే అధికార పార్టీలో ఒక రకమైన కలవరం ప్రారంభమైంది.

# న్యూ ఇయర్ వేడుకల్లో రౌడీల హల్ చల్

**నంద్యాల** నంద్యాల జిల్లాలోని డోన్ మండలం ఉంగరాణి గుండ్లలో న్యూ ఇయర్ వేడుకల్లో రౌడీ గ్యాంగ్ రెచ్చిపోయింది. మద్యం మత్తులో 6 మందిపై ఓబులేసు, మధు గ్యాంగ్ దాడికి తెగబడింది. ఈ ఘటనలో ఖాదర్, ప్రవీణ్, శివకు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఖాదర్ మృతి చెందాడు. ఖాదర్ మృతి పట్ల బంధువులు ఆందోళనకు దిగారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డోన్ రూరల్ ఎదుట జాతీయ రహదారిపై మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీసులు అభ్యంతరం తెలపడంతో మృతుడి బంధువులు పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మృతుడి బంధువుల ఆందోళనతో హైవేపై రెండు గంటలకుపైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. డోన్ రూరల్ పోలీసు స్టేషన్ ఎదుట తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# అందరికీ అండగా నిలుస్తా

**- ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు సింగం సుబ్బారావు**



**తాడేపల్లిగూడెం** గూడెం--పేద వర్గాలకు అండగా నిలుస్తామని, మంచి చెడులలో ముందుండి సహాయపడతానని ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు సింగం సుబ్బారావు అన్నారు. సోమవారం మెట్ట ఉప్పరగూడెం లో నూతన సంవత్సర వేడుకలను ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుబ్బారావు చేతులపై కేక్ ని కట్ చేసి అందరూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఆరు గ్రామాలకు చెందిన పేద వర్గాలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగం సుబ్బారావు మాట్లాడుతూ పేద వర్గాలకు సహాయపడటంలో నిజమైన ఆనందం ఉంటుందన్నారు. ప్రతి ఏటా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పేద వర్గాలకు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నూతన సంవత్సరంలో అన్ని వర్గాలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం నియోజవర్గంలోని అన్ని గ్రామాలలో 16 ఎస్ టి సంఘాలు ఉన్నాయన్నారు. ప్రతి ఏటా తనకున్న దానిలో కొంత పేద వర్గాల కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పేద వర్గాలకు సహాయపడటంలో నిజమై ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. నియోజవర్గంలోని సుమారు నాలుగువేల మందికి ప్రతి ఏ ట వస్త్ర దాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు, తనుకు ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, వివిధ గ్రామాల ఏకలవ్య సంఘం అధ్యక్షులు చిన్న మర్రి దుర్గయ్య, చిన్న మర్రి శ్రీనివాస్, కల్లి ముత్యాలు, ఎం హరిబాబు, పండు,వెరుగొండ శ్రీను తదితరులు ఉన్నారు

# బైరి నరేష్‌కు అయ్యప్ప భక్తుల వార్నింగ్

**వరంగల్ :** ములుగు జిల్లా ఏటూరునాగారంలో భీమాకోరేగామ్ స్ఫూర్తి సందర్భంగా విజయ్ దివాస్ కార్యక్రమమం ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం వై జంక్షన్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బైరి నరేష్ హాజరయ్యారు. అయ్యప్ప, శివ స్వాములు ఫంక్షన్ హాల్ కు చేరుకొని.. బైరి నరేష్ పై విరుచుకుపడ్డారు. అయ్యప్ప స్వామిని దూషించిన బైరి నరేష్ ఇక్కడ నుంచి పోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బైరి నరేష్ స్వాములకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తాను గతంలో అయ్యప్ప భక్తులపై చేసిన వ్యాఖ్యలకు వెనక్కి తీసుకున్నానని గతంలో చెప్పడంతో పాటు జైలుకు వెళ్లడం జరిగిందని బైరి నరేష్ వివరించారు. జైలుకు వెళ్లడంతో పాటు అనేక కేసులు నమోదయ్యాయని నరేష్ స్వాములకు చెప్పారు. అయినా స్వాములు వినకుండా బైరి నరేష్ ను అక్కడి నుంచి పంపించారు. ఈ క్రమంలో బైరి నరేష్ వెళ్తున్న క్రమంలో నర్సింగరావు అనే అయ్యప్ప భక్తుడిని కాలుపై నుండి వెళ్లడంతో కు కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడి నుంచి బైరి నరేష్ తప్పించుకుని వెళుండగా నరేశ్ కారు కూడా ప్రమాదానికి గురైంది. దీంతో దానిని అక్కడే వదిలేసి నరేష్ అడవుల్లోకి పరారైనట్లు సమాచారం. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన బైరి నరేశ్ గతంలో అయ్యప్ప స్వామి పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్పట్లోనే ఆయనపై అయ్యప్ప భక్తులు, హిందుసంఘాల ప్రతినిధులు దాడి చేశారు.

# ఎంపీ ఆదాల కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- పాల్గొన్న కార్పొరేటర్లు ,డివిజన్ ఇంచార్జు**



**నెల్లూరు** నూతన సంవత్సరం 2024 సందర్భంగా నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి రూరల్ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు ఆయా ప్రాంత డివిజన్ ఇన్చార్జిలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం నుంచి వికారాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, కువ్వాకొల్లు విజయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబిన, మొయిల్లా సురేష్ రెడ్డి, నీళ్ల సునీల్ యాదవ్, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, ఉడతా మురళి యాదవ్, ఇసనాక సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అయోధ్య అక్షింతల పంపిణీ

**భద్రాచలం** అయోధ్యలో రామ మందిర ప్రతిష్టను పురస్కరించుకొని భద్రాద్రిలో అక్షింతల పంపిణీ కార్యక్రమం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య నుండి తెచ్చిన పవిత్ర అక్షింతలకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భద్రాద్రి రామయ్య సన్నిధి నుండి అక్షింతలు పంపిణీ కార్యక్రమం అయోధ్య భక్త బృందం ప్రారంభించింది.

# కొత్త సంవత్సరం వేళ.. జపాన్‌ను వణికిస్తున్న భారీ భూకంపం

**- సునామీ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ సంస్థ**

**- ఉత్తర కొరియా రష్యాల కు కూడా సునామీ హెచ్చరికలు జారీ**



**టోక్యో :** కొత్త సంవత్సరం వేళ.. జపాన్ ను భారీ భూకంపం వణికించింది. ఇషికావా రాష్ట్రంలో సోమవారం 7.6 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరికలు జారీ చేసింది. తీర రాష్ట్రాలైన ఇషికావా, నీగటి, తొయామా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఇషికావాలో సుమారు 5 మీటర్ల ఎత్తు వరకు సునామీ అలలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు వెదర్ ఏజెన్సీ తన వార్నింగ్‌లో తెలిపింది. హ్యోక్కియాడా నుంచి నాగసాకి మధ్య జపాన్ సముద్రతీరం వెంట సుమారు మూడు మీటర్ల ఎత్తులో సునామీ అలలు వచ్చే అకాశాలు ఉన్నాయి. భారీ భూకంపం నేపథ్యంలో ఉత్తర కొరియా రష్యాల కు కూడా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆ రెండు దేశాలకూ పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్ హెచ్చరికలు జారీ చేసింది.

# తిరుమలలో ఆధ్యాత్మిక కాంతులు

**తిరుమల** వైకుంఠ ఏకాదశి సందర్బగా తిరుమల శోభాయమానంగా ఆద్యాత్మిక కాంతులు వెదజల్లుతోంది.శ్రీవారి ఆలయ మహాద్వార గోపురంతోపాటు ప్రాకారం, ధ్వజస్తంభం, ఉత్తర ద్వారంలో ప్రత్యేక విద్యుత్ అలంకరణలు చేశారు. ఆలయంలో ఐదు టన్నులు, వెలుపల ఐదు టన్నుల సంప్రదాయ పుష్పాలతో అలంకరణలు చేశారు. మరో లక్ష కట్ ఫ్లవర్స్‌తో ఆలయంలోని ధ్వజస్తంభాన్ని, బలిపీఠం, ఉత్తరద్వారాన్ని సౌందర్యవంతంగా తీర్చిదిద్దారు. మహాద్వారం గోపురానికి శంఖు, చక్ర, నామాల నడుమ పుష్పాలతో తయారుచేసిన మహావిష్ణువు, లక్ష్మీదేవి దేవతామూర్తుల కటౌట్ ఏర్పాటు చేశారు. ముఖ్యమైన ప్రాంతాల్లోని పుష్పాలంకరణలు కనువిందు చేస్తున్నాయి. ఆలయం ముందు ఏర్పాటు చేసిన వైకుంఠ మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీమహావిష్ణువుతోపాటు అష్టలక్ష్మి, దశావతారాల ప్రతిమలను మండపంలో ఏర్పాటు చేశారు. 30 వేల కట్‌ఫ్లవర్స్‌తోపాటు టన్ను సంప్రదాయ పుష్పాలతో మండపాన్ని అలంకరించారు. ఆలయం ముందు గొల్లమండపం వద్ద ఏర్పాటు చేసిన శ్రీవారు, గ్లోబు విద్యుత్ ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి.

# రొంపిచర్ల లో భూ హక్కు పట్టాల పంపిణీ

**- పాల్గోన్న మంత్రి పెద్దిరెడ్డి**

**చిత్తూరు** రొంపిచర్ల మండలంలో జగనన్న శాశ్వ త భూ హక్కు ద్వారా భూ హక్కు పట్టాలను అందించడం జరుగుతున్న దని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావ రణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. చిత్తూరు రొంపిచెర్ల లో భూ హక్కు పట్టాల పంపిణీ కార్యక్ర మం నిర్వహించగా మంత్రితో పాటు రాజంపేట ఎంపి పి.వెంకటమిథున్ రెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, ఎం ఎల్ సి భరత్, జేసి పి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా రొంపిచర్ల గ్రామ పంచాయితీలో జగనన్న లే అవుట్ లో 234 మందికి, బొమ్మయ్య గారి పల్లి గ్రామ పంచాయ తీ లోని పెద్ద చెరువులో ఇండ్లు నిర్మిం చు 137 మందికి ఇండ్లు పట్టాలను మంత్రి, ఎం పి చేతుల మీదుగా పం పిణీ చేశారు.రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చొర వతో అర్హులకు ఇంటి పట్టాలు మంజూ రు చేయడం, ఇంటి నిర్మాణానికి సహ కారం అందించడం జరుగుతున్నదన్నా రు. ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాల ద్వారా వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ఇల్లు లేని పేద వారిని గుర్తించి దాదాపు 18.63 లక్షల ఇండ్ల పట్టాలు, ఇళ్లను మహిళల పేరు మీద మంజూరు చేశామని, 15.96 లక్షల ఇళ్ల నిర్మాణాలు త్వరలో పూర్తి చేసుకుంటామని తెలిపారు.


# సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులు

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల** సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్,
పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు అసంఘాల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ను కలిసి 2024 నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అస్సోసియేషన్ ల 2024 క్యాలెండర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్దులకు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు అందిస్తున్న సేవలను అభినందించారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,వయో వృద్దుల అప్పిలేట్ చైర్మన్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి ట్రిబ్యునల్ చైర్మన్ లు నర్సింహ మూర్తి,సోమ రాజేశ్వర్,దూలం మధులు సీనియర్ సిటీజేన్స్ కేసుల పరిష్కారం లో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచినందుకు అభినందనలు తమ అస్సోసియేషన్ తరపున తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,సీనియర్ సీటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎండి.యాకూబ్, నాయకులు ప్రకాష్ రావు, ,పి.ఆశోక్ రావు,దేవేందర్ రావు, ఎం.డి.ఎక్బాల్,, కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**హైదరాబాద్** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సెక్రటేరియట్ నందు ఆర్టీసీ మరియు రవాణా శాఖ అధికారులు గౌరవ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలు మరియు రవాణ శాఖ కార్యదర్శి కె.ఎస్.శ్రీనివాస రాజు, రవాణ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్, స్పెషల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, విజయేంద్ర, వి.సి. సజ్జనార్ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, రవాణా, ఆర్టీసీ మరియు బిసి సంక్షేమ శాఖ ల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీ ప్రముఖులను కలిసిన తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**తిరుపతి** నూతన సంవత్సరం 2024 ను పురష్కరించుకొన్ని తితిదే చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి , కార్యనిర్వహణాధికారి ఏ .వి ధర్మారెడ్డి గారిని,జే. ఈ .ఓ సదా భార్గవి , ఎఫ్ ఏ సి ఏ ఓ బాలాజీ , చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరావు మరియు ఇతర ఉన్నతాధికారులను, అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, కార్యవర్గ సభ్యులు హేమలత, సునీల్ కుమార్, రేఖ, గంట భరత్, ధరణి కుమార్, సారిక, యుగంధర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, సింగరబాబు, ఈశ్వర్, మేకపోతు వెంకటేష్, సురేష్, భార్గవ్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోచిమి రెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులతో పోచిమిరెడ్డీ మురళీధర్ రెడ్డి 2024 నూతన సంవత్సర వేడుకలు



**పత్తికొండ** మురళీధర్ రెడ్డి పోచం రెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యుల నడుమ అమ్మవారి శాల దగ్గర్లోని సేవాదళ్ కార్యాలయం ముందు మరియు పోస్ట్ ఆఫీస్ దగ్గరలోని షాధీఖానా నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆనందోత్సవాల నడుమ డిసెంబర్ 21 జగనన్న జన్మదిన సందర్భంగా ప్రకటించిన లక్కీ డ్రాను అందరి సమక్షంలో డ్రా చేసి బంగారు కమ్మలు, ప్రెషర్ కుక్కర్లు, గ్రైడర్లు, డైనింగ్ సెట్లు అక్కచెల్లెళ్లకు అందజేశారు. ఇకపై ప్రతి సోమవారం అంబేద్కర్ సర్కిల్ నందు రాజన్న ఉచిత భోజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మరియు సేవాదళ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రెండు వందల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందజేస్తామని నూతన సంవత్సరం సందర్భంగా కానుకలు అందజేశారు. అందరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఈ లక్కీ డ్రా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అందరూ సహకరించాలని, విచ్చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, సరోజ, దేవర గట్టు లక్ష్మి, వార్డు సభ్యులు బోడా సావిత్రి, లైట్ నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ కే .కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గణపతి, కే గోవిందరాజు, చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 17న షర్మిల కొడుకు పెళ్లి

**హైదరాబాద్ :** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడి పెళ్లి గురించి అధికారిక ప్రకటన చేశారు. తన కొడుకు వైఎస్ రాజా రెడ్డి - ప్రియా అట్లూరి వివాహం త్వరలో జరగబోతుందని వెల్లడించారు. జనవరి నెల 18న నిశ్చితార్థం, ఫిబ్రవరి 17న వివాహ వేడుక నిశ్చయించినట్లుగా వెల్లడించారు. ఈ మేరకు వైఎస్ షర్మిల ఎక్స్ లో ఓ పోస్టు చేశారు."అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ 2024 నూతన సంవత్సరంలో నా కుమారుడు వైఎస్ రాజా రెడ్డికి, ప్రియమైన అట్లూరి ప్రియాతో జనవరి నెల 18న నిశ్చితార్థం వేడుక, ఫిబ్రవరి 17న 2024 వివాహ వేడుక జరగనున్న సంగతి మీతో పంచుకోవడం ఆనందంగా ఉంది. రేపు మేం కుటుంబ సమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శించి తొలి ఆహ్వాన పత్రిక ఘాట్ వద్ద ఉంచి, నాన్న ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పడానికి సంతోషంగా ఉంది" అని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

# గురుకుల కళాశాలలో విద్యార్ధి ఆత్మహత్య

**మహబూబ్ నగర్** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటన్ సమీపంలో గల మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. కళాశాలలో ఇంటర్ 2 సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.దీంతో విద్యార్థి మృతి చెందడం పై విద్యార్థి బంధువులు ఆందోళన కు దిగారు. కళాశాలలో ఉన్న ఫర్నిచర్ సామగ్రిని ధ్వంసం చేయడంతో తీవ్ర ఉద్రికత నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన కారులకు శాంతింప జేశారు.

# శ్రీరాముడి స్ఫూర్తితోనే రాజ్యాంగ రూపకల్పన

**జగిత్యాల** శ్రీరాముడి ఆదర్శవంతమైన పాలన స్ఫూర్తితోనే రాజ్యాంగం రూపొందించబడ్డదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు పాల్గొన్నారు. విద్యానగర్ శ్రీ రామాలయంలో పూజల అనంతరం అయోధ్య నుండి వచ్చిన అక్షింతల కలశాలను భక్తిశ్రద్ధలతో తల పైన ఉంచుకొని వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు ఆదర్శ పురుషుడని, ప్రజారంజక పాలకుడని తెలిపారు. తండ్రి మాటను జవదాటని ఆదర్శమూర్తి అని కొనియాడారు.తన రాజ్యంలో ఒక సామాన్య వ్యక్తి మాటకు కూడా విలువ ఇచ్చి భార్యను అడవులకు పంపాడని, ఇది తన ఆత్మను రెండుగా చీల్చడమేనని అన్నారు. శ్రీరాముని ఆదర్శవంతమైన జీవితం నేటి సమాజానికి ఎంతో అవసరమని శ్రీరాముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అయోధ్య శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22న జరగనున్న సందర్భంగా హిందూ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్, ఎస్పి సుబ్రహ్మణ్యం, డాక్టర్ వెంకట్రాజిరెడ్డి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, జిడిగే పురుషోత్తం, సురేందర్,అశోక్ రావు, పద్మాకర్, ఏ సి ఎస్ రాజు, అరవ లక్ష్మి, రామ్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**ఏలూరు** నూతన సంవత్సరం సందర్భంగా ఏలూరు ఆర్డీవో ఎస్.కె ఖాజావలి ని పెదవేగి మండల తాసిల్దార్ నల్లమెల్లి నాగరాజు, సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆర్డీవో ఖాజావలి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ప్రజలకు , అధికారులకు మంచి జరగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# కస్టమర్లపై హోటల్ వెయిటర్ల దాడి

**హైదరాబాద్** అబిడ్స్ గ్రాండ్ హోటల్ వెయిటర్లు కస్టమర్లపై దాడి చేశారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి అబిడ్స్ పోస్టాఫీస్ వెనుక ఉన్న గ్రాండ్ హోటల్ వెయిటర్లు కర్రలతో కస్టమర్ల పై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్నగోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వెంటనే స్పందించి ఇన్స్పెక్టర్ అబిడ్స్తో మాట్లాడి గ్రాండ్ హోటల్ వెయిటర్లు, యజమాని పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. లేనిపక్షంలో హోటల్కు నిప్పు పెడతామన్నారు.

# జనసముద్రమైన నిమ్మడ..

**శ్రీకాకుళం** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిమ్మాడకు జనం పోటెత్తారు. టెక్కలి శాసనసభ్యుడు,టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యడు కింజారపు అచ్చెన్నాయుడు, పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా చేరుకున్నారు

# ఎమ్మెల్యే తలసాని ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్..** నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అత్తెలి అరుణ, బీఆర్ఎస్ నేతలతో కలసి సికింద్రాబాద్ లోని ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తలసాని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవించాలని వెడుకున్నట్లు వెల్లడించారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ పండితులు పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందచేశారు..

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నోవోపాన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్ ను ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు.సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ జెఎన్టీయూ లో భరత్, నితిన్, వర్షిత్ బీటెక్ సెకండియర్ చదువుతున్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా హాస్టల్ నుంచి సాయంత్రం బయటకు వెళ్లారు. సంగారెడ్డి నుంచి మరికొంత మంది స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనాలపై రాయదుర్గంలోని దుర్గం చెరువును చూసేందుకు వెళ్లారు. అక్కడ అనుమతించకపోవడంతో తిరుగు ప్రయాణమయ్యారు. పటాన్ చెరు సాకి చెరువు వద్ద కాసేపు కాలక్షేపం చేసిన స్నేహితులు సంగారెడ్డికి వెళ్తున్న క్రమంలో పటాన్ చెరు నోవోపాన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ నడుపుతున్న భరత్ చందర్(19), నితిన్ (18) అక్కడికక్కడే మృతి చెందారు. వర్షిత్ తీవ్ర గాయాలకు గురయ్యాడు. భరత్ చందర్ పాలకుర్తి, నితిన్ జనగామ, వర్షిత్ ఖమ్మం కు చెందిన వారిగా గుర్తించారు.

# రాష్ట్రం అప్పుల పాలయింది

**అనకాపల్లి** అనకాపల్లి లో మాజీ మంత్రి కొణతాలరామకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాలపైతీవ్ర విమర్శలు చేసారు. ఈ ప్రభుత్వం లో ఉత్తరాంధ్ర అభివృధి కి ఆటంకం ఏర్పడింది. 2019 లో ఈ ప్రభుత్వాన్ని నమ్మి ప్రజలు అత్యధిక మెజార్టీ 151 సీట్ల తో గెలిపించారు. కానీ ప్రజల నమ్మకాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయలేక పోయింది. రాజశేఖర్ రెడ్డి అశయాలకు తూట్లు పొడిచేలా ప్రభుత్వ పాలన సాగింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరచిన హామీలను అమలు చేయటం లో ప్రభుత్వం విఫలంఅయింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణం, గంగవరం పోర్టు లో ప్రభుత్వ భాగం అమ్మకం, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు లాంటి ఉత్తరాంధ్ర ముఖ్య సమస్యలు పరిష్కరించటంలో లో ప్రభుత్వం చిత్తశద్ధితో పనిచేయలేదని అన్నారు.రాష్ట్రం అప్పుల పాలయింది. అసలు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ల ద్వారా ఎంత అప్పు చేసింది, కార్పొరేషన్ల ద్వారా ఎంత అప్పు చేసింది, అప్పుకి వడ్డీ ఎంత కడుతున్నారు, వడ్డీలు కట్టడం నిమిత్తం ఎంత అప్పులు చేస్తున్నారన్న దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు ..

# వైసీపీ ఆఫీసుపై దాడి...

**గుంటూరు :** వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంపై దాడులను ఖండించారు విడదల రజనీ. ఇలాంటి చర్యలకు పాల్పడటంపై తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. న్యూ ఇయర్ వేడులను సాధారణంగా జరుపుకోకుండా పథకం ప్రకారమే దాడి చేశారని అరోపించారు. డీసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తోందని వివరించారు మంత్రి రజనీ. ఈ రోడ్డుపై ఇలాంటి రాళ్లు ఎక్కడా లేవన్నారు. వీటిని ఎక్కడి నుంచో తీసుకొని వచ్చి తాము కొత్తగా నిర్మించిన పార్టీ ఆఫీసుపై విసిరారన్నారువైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంపై దాడులను ఖండించారు విడదల రజనీ. ఇలాంటి చర్యలకు పాల్పడటంపై తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. న్యూ ఇయర్ వేడులను సాధారణంగా జరుపుకోకుండా పథకం ప్రకారమే దాడి చేశారని అరోపించారు. డీసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తోందని వివరించారు మంత్రి రజనీ. ఈ రోడ్డుపై ఇలాంటి రాళ్లు ఎక్కడా లేవన్నారు. వీటిని ఎక్కడి నుంచో తీసుకొని వచ్చి తాము కొత్తగా నిర్మించిన పార్టీ ఆఫీసుపై విసిరారన్నారు. కొత్త ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లేకపోతే పూర్తి స్థాయిలో అద్దాలు ధ్వంసం అయ్యేవని వివరించారు. చంద్రబాబుకు బీసీ సామాజిక వర్గం పట్ల ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని విమర్శించారు.వందల మంది పార్టీ ఆఫీసు ముందు గుమిగూడి రాళ్లు రువ్వినట్లు తెలిపారు. ఈ దాడివెనుక ఎవరున్నారన్నది విచారణలో తేలుతుందన్నారు. వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టమని హెచ్చరించారు. బీసీ మహిళగా కొత్తగా నిర్మించుకున్న పార్టీ ఆఫీసును న్యూఇయర్ సందర్భంగా ప్రారంభించుకోవాలని అనుకుంటే.. దానికి అడ్డుతగిలే ప్రయత్నం చేశారన్నారు. టీడీపీకి ఓటమి భయం పట్టుకున్నందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు అర్థమవుతోందన్నారు. అధికార దాహం కోసం గూంఢాలను పురమాయించి ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడే వారిని గుంటూరు ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు

# మాజీ ఎమ్మెల్యేకు పూలాభిషేకం

**కోనసీమ** అతను భగవంతుడు కాదు. స్వామీజీ అంతకంటే కాదు. అయినా అతనిపై పూలాభిషేకం చేశారు అభిమానులు. గంపలతో పూలు పైనుంచి పోసేశారు. అది ఎక్కడ అనుకుంటున్నారా. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని మురమల్లలో.. మాజీ ఎమ్మెల్యే, టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ దాట్ల సుబ్బరాజు ను నూతన సంవత్సరం సందర్భంగా పూలతో ముంచెత్తారు అభిమానులు.

# 2024 కొత్త సంవత్సరంలో భవిష్యత్తు ప్రజా ఉద్యమాలదే

**- చెప్పులు కుడుతూ తమ నిరసన తెలిపిన కార్మికులు.**

**- సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీనన్న**

**బద్వేలు** కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 7రోజులో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద చెప్పులు కుడుతూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీనన్న మాట్లాడుతూ ఆనాడు మున్సిపల్ కార్మికులను పొగడ్తలతో ముంచెత్తిన పాలకులు నేడు వారిపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని,పారిశుధ్య కార్మికులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చిన తక్కువేనని మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి గారు నేడు వేతనాల పెంపుపై పెదవి విరచడం శోచనీయమని, సమాన పనికి- సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు తీర్పునిచ్చిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కార్మికుల అంటే లెక్కలేదు కోర్టు తీర్పులు అన్న లెక్కలేదు ఇచ్చిన హామీలను నెరవేర్చే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని, పైపెచ్చు అందరికీ వేతనాలు పెంచేసామని ప్రజలను పక్కదారి పట్టించడం సూచనియమన్నారు, కొంతమందికి వేతనాలు పెంచి సంక్షేమ పథకాల్లో కోత పెట్టి కార్మికులను సర్కారు మోసగించిందని, పని భారం పెంచి కార్మికుల నడ్డి విరిచిందని ఎన్నికలకు ముందు పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చి నేడు విస్మరించిందని, రెగ్యులైజ్ చేయమని అడిగితే నేరమని సమ్మెను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడంపై దృష్టి పెట్టిందని కార్మికులపై కక్ష సాధిస్తుందని ఇవేమీ తెలియనట్లు ముఖ్యమంత్రి నటిస్తున్నారని ఇలా నిరంకుశ చర్యలు చేపట్టిన ప్రభుత్వాలు

కాలగర్భంలో కలిసిపోయాయని కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులపై దుష్ప్రచారం చేయడం తగదని పేదలకు కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కార్మికుల వెన్ను విరడం దుర్మార్గమని అండగా నిలిచే వారిపై బురద చల్లటం అమానుషమని కార్మిక హక్కులు హరించడంలో మోడీ జగన్ ప్రభుత్వాలు రెండు ఒకే బాటలో ప్రయాణిస్తున్నయని కార్మిక చట్టాలను కార్మిక కోడ్ ల పేరుతో మోడీ ప్రభుత్వం హరిస్తుందని 2023 వ సంవత్సరం కార్మిక ప్రజా ఉద్యమాలతో ముగిస్తుందని, 2024వ సంవత్సరం కార్మిక నిరసనలతో ప్రారంభమవుతుందని, కనీసం కొత్త సంవత్సరంలోనైనా ప్రభుత్వం కార్మికుల సమ్మెకు ముగింపు పలికి కోర్కెలు అంగీకరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేయడం తప్ప మరో మార్గం లేదని కొత్త సంవత్సరంలో కార్మిక ఉద్యమాలు విజయం సాధిస్తాయని ప్రజల అండతో ముందుకు సాగుతాయని విధానాల మార్పుపై పోరు సాగిస్తాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు గంప సుబ్బరాయుడు, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకేమో నూతన సంవత్సర వేడుకలు

**- మాకేమో ఆకలి కేకలా.**

**- 21వ రోజు సమ్మెలో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపిన అంగన్వాడీలు**

**- రాష్ట్ర తెలుగుదేశం మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ**



**బద్వేలు** అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీలు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 21వ రోజు లో భాగంగా స్థానిక సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు. 21 రోజు సమ్మెకు తెలుగుదేశం మహిళ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, మున్సిపాలిటీ నాయకురాలు ఆదిలక్ష్మి,13వ వార్డు టిడిపి కౌన్సిలర్ షేక్ మహమ్మద్ హసన్,34వ వార్డు కౌన్సిలర్, టిడిపి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిత్తి కాయల సునీత లు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ.ఇప్పటికే రెండుసార్లు మంత్రులు అంగన్వాడీల సమస్యలపై చర్చించి కూడా ముఖ్యమంత్రితో ఇంతవరకు మాట్లాడలేదంటూ కాలయాపన చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలను ఆందోళన బాట పట్టించింది ప్రభుత్వమే! వారి సమ్మెను అణచి వేసేందుకు అంగన్వాడీ కేంద్రాల తాళాలను బద్దలు కొట్టించింది. గ్రామంలో ఉన్న సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆర్పీలు, డ్వాక గ్రూపు మహిళల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను నడిపే దానికి పురమాయించింది. అయినా న్యాయమైన అంగన్వాడీ కార్యకర్తల కోర్కెలకు వారందరూ మద్దతు ఇస్తున్నారు. వివిధ తరగతుల ప్రజలు మద్దతు ఫలితంగా ఎమ్మెల్యేలు అంగన్వాడి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో మాట్లాడుతామని అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేస్తున్నారు. చివరకు ఫుడ్ కమిషన్ చైర్మన్ కూడా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలని చెప్పవలసి వచ్చింది. అంగన్వాడీ ల సమస్యల పట్ల సర్వత్రా సానుకూలత ఉన్నా ముఖ్యమంత్రి కి సమస్యను పరిష్కరించడం చేతకావడం లేదు.బలవంతంగా నిర్బంధముతో అణిచివేయడానికి పూనుకోవడం శోచనీయం. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి గారు పూనుకోవాలి. అనవసర ఆర్భాట ఖర్చులను, అధిక రేట్లు పెట్టి కొనుగోళ్ళను,ఆప్త మిత్రులకు ఆస్తులు కట్ట పెట్టడాన్ని మానుకుంటే అంగన్వాడీలు అడిగిన వేతనం కంటే అదనంగా వేతనం చెల్లించవచ్చు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని మహిళల ఆగ్రహానికి గురికావద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు పొదిలి కదిరయ్య, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గంప అనంతమ్మ, నాయకురాళ్లు మోక్షమ్మ, బాలమ్మ,నాగమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నాయకులు రాజగోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్,నాయకులు సురేంద్ర, పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# జల్లికట్టు సంబరాలు

**చంద్రగిరి** చంద్రగిరి మండలం, కొత్తశానంబట్లలో పశువుల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. కొడెగిత్తలను నిలువరించేందుకు యువకులు పోటీ పడ్డారు. భారీగా తరలి వచ్చిన వీక్షకులకు భోజనం తాగునీరు వసతులు కల్పించారు గ్రామస్తులు. కొత్తశానంబట్లలో పశువుల పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి.

పశువుల యజమానులు గ్రామ దేవతకు పూజలు చేసి కోడెగిత్తలకు, అవులకు, దూడల కొమ్ములకు రంగులు వేసి కొప్పులు తొడిగారు. రాజకీయ నాయకుల, సినీనటుల ఫొటోలతో కూడిన రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలను, నగదును, విలువైన వస్తు సామాగ్రిని, కొమ్ములకు కట్టారు. మధ్యాహ్నం వీధిలో పశువులను గుంపులు, గుంపులుగా వదిలారు. అల్లి అవతల నిలబడిన యువకులు జోరుగా వచ్చే కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. కొమ్ములకు అంటించిన చెక్కపలకలను సొంతం చేసుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. జల్లికట్టు ను చూడడానికి పరిసర ప్రాంతాల నుంచి యువకులు భారీగా తరలి రావడంతో సందడి నెలకొంది.ఈ జల్లికట్టు లో యువకులకు 14 మందికి గాయాలయ్యాయి.

# బిర్యాని తింటే కారు వచ్చింది

**తిరుపతి :** ఒక్క దమ్ బిర్యానీ తిని, ఏడు లక్షల రూపాయల కారు గెలుచుకున్నాడు ఓ లక్కీ ఫెలో. అదృష్టం కలిసొస్తే పరిస్థితి ఇలా ఉంటుంది. కొత్త సంవత్సరాన్ని కొత్త కారుతో మొదలుపెట్టబోతున్నాడు తిరుపతికి చెందిన ఓ వ్యక్తి. లేకపోతే దమ్ బిర్యానీ తినడం ఏంటి, ఏకంగా లక్షల విలువైన కారును బహుమతిగా గెలుచుకోవడం చూస్తే అదృష్టమంటే అతడిదే అంటున్నారు స్థానికులు. నగరంలోని రోబో హోటల్లో నిర్వహించిన బిర్యాని లక్కీ డ్రా లో రాహుల్ అనే వ్యక్తి నిస్సాన్ మాగ్నట్ కారు ఉచితంగా పొందాడు. గత సెప్టెంబర్ నెలలో రోబో హోటల్ వినూత్న స్కీం ప్రవేశ పెట్టింది. హోటల్ లో బిర్యాని తిన్న ప్రతి ఒక్కరికి కూపన్ అందజేసింది. సుమారు 23 వేలకు పైగా కూపన్లు చేరాయి. నూతన ఏడాదిని పురస్కరించుకొని ఆదివారం రాత్రి హోటల్ అధినేత భరత్ కుమార్ రెడ్డి, నీలిమ దంపతులు హోటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో లక్కీ డ్రా కూపన్ తీశారు.

**లక్కీ డ్రాలో నిస్సాన్ మ్యాగ్నెట్ కారు..** తిరుపతికి చెందిన రాహుల్ ఈ లక్కీ డ్రాలో విజేతగా నిలిచారు. ఆయనకు నిస్సాన్ మ్యాగ్నెట్ కారు ఉచితంగా లభించింది. హోటల్ అధినేతలు స్వయంగా రాహుల్ కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ కు కారును అందజేశారు. ఈ సందర్భంగా రోబో హోటల్ అధినేత భరత్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నగర వాసులకు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ఈ వినూత్న స్కీం ప్రవేశపెట్టామన్నారు. తక్కువ ధరలకు నాణ్యమైన వంటకాలు రోబో హోటల్లో అందిస్తున్నామని ఇలాంటి వినూత్న స్కీములు ఇకపై మరిన్ని కొనసాగిస్తామని భరత్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# రాముడి భక్తులకే ఇన్విటేషన్స్

**అయోధ్య :** అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న ఈ కార్యక్రమం జరగనుంది. ఇప్పటికే వేలాది మందికి ఆహ్వానం అందింది. అయితే...ఈ ఇన్విటేషన్ల విషయంలో కాస్త రాజకీయ రగడ కొనసాగుతోంది. కొంతమంది కీలక నేతలు తమకు ఆహ్వానం అందలేదని అసహనంతో ఉన్నారు. శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే ఇప్పటికే ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఇన్విటేషన్ పంపలేదని చెప్పారు. ఈ వివాదంపైనే ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ స్పందించారు. కేవలం రాముడి భక్తులకు మాత్రమే ఇన్విటేషన్లు పంపామని తేల్చి చెప్పారు.

రాముడి పేరు చెప్పుకుని బీజేపీ రాజకీయాలు చేస్తుందన్న విమర్శల్నీ కొట్టిపారేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడికి వెళ్లినా ఆయనను గౌరవిస్తున్నారని అన్నారు."అయోధ్య ఉత్సవానికి కేవలం రాముడి భక్తులకు మాత్రమే ఆహ్వానం పంపాం. రాముడి పేరు చెప్పుకుని బీజేపీ రాజకీయాలు చేస్తోందనడంలో ఎలాంటి అర్థం లేదు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా గౌరవం లభిస్తోంది. ఇన్నేళ్ల హయాంలో ఆయన ఎన్నో గొప్ప పనులు చేశారు. ఇది రాజకీయం చేయాల్సిన విషయం కాదు. ఇది ఆధ్యాత్మిక కార్యక్రమం అని గుర్తుంచుకోవాలి"

**- ఆచార్య సత్యేంద్ర దాస్, అయోధ్య రామ మందిర పూజారి థాక్రేపై ఫైర్..**అంతకు ముందు ఉద్ధవ్ థాక్రే బీజేపీపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాముడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని మండి పడ్డారు. మందిర ఉత్సవాన్ని కేవలం ఓ పార్టీకే పరిమితం చేయడమేంటని ప్రశ్నించారు. ఏదేమైనా అయోధ్య రాముడి కోసం మందిరం కట్టడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అయితే...ఆయనకు ఆహ్వానం అందలేదన్న విమర్శలపై మండి పడ్డారు సత్యేంద్ర దాస్. "రాముడి పేరు చెప్పుకుని ఒకప్పుడు వాళ్లూ రాజకీయాలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ విషయం బహుశా ఉద్ధవ్ థాక్రే మర్చిపోయారేమో. రాముడిని నమ్ముకున్న వాళ్లే ఇప్పుడు అధికారంలో ఉన్నారు. అయినా ఇలాంటి వాళ్ల మాటలు పట్టించుకోనవసరం లేదు"

- ఆచార్య సత్యేంద్ర దాస్, అయోధ్య రామ మందిర పూజారి అయోధ్య రామ్ మందిర్ ట్రస్ట్ పేరు చెప్పి కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ ఫిర్యాదు చేసింది. ఎలాంటి అప్రూవల్ లేకుండానే కొందరు ఫేక్ అనీటవల ద్వారా పెద్ద మొత్తంలో విరాళాలు సేకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్తో పాటు కేంద్రహోం శాఖకూ ఫిర్యాదులు అందించింది. ఆ వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. చీ లో అధికారికంగా ఓ పోస్ట్ పెట్టింది. విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రతినిధి వినోద్ బన్సాల్ అందరినీ అలెర్ట్ చేశారు. అలాంటి మాయగాళ్ల వలలో చిక్కుకోవద్దని సూచించారు.

# పోటెత్తిన భక్తులు

**చిత్తూరు** చిత్తూరు జిల్లాలోని శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పోటెత్తారు ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో ఆలయ సిబ్బంది భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేశారు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు స్వామి వారు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు

# సాక్షి విలేకరిది ఆత్మహత్య కాదు హత్య

**- దోషులను కఠినంగా శిక్షించాలి..**

**50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి**

**- ఐహెచ్అర్ఏ ఏపీ సివిల్ రైట్స్ స్టేట్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు**

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలో జగన్ పత్రిక రిపోర్టర్ గా పనిచే స్తున్న జి.దామోదరరావు (45) ఆత్మహత్య చేసుకున్నప్పటికి అది ఆత్మహత్య కాదు హత్య అని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఏపీ సివిల్ రైట్స్ స్టేట్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు అన్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్ ఒత్తిడి వల్లే తానూ ఆత్మా హత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్ లో పేర్కొనడం ఇందుకు నిదర్శన మన్నారు.సోమవారం జి.దామోదరరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ దామోదరరావు కుమార్ వేధింపులే కారణమనిఆరోపించారు. దామోదరరావు కుమార్ ఆత్మహత్య వెనుక కుట్ర దాగి ఉందన్నారు.దామోదర్ రావు సీనియర్ పాత్రికేయుడే కాకుండా నీతి నిజాయతీ కి మారుపేరని అలాగే నిబద్ధతగల విలేకరి అని పేర్కొన్నారు. ఇది ఆత్మహత్య కాదు హత్యానని ఇతని హత్య వైసిపి నాయకుల పాత్ర ఉన్నందున ఇతను హత్యకు ముందు మానసికంగా వేధింపు పడ్డాడని ఆయన పేర్కొన్నారు.

కాని పోలీసులు వైసిపీ నేతల వత్తిడికి లోనై కేసును నేరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని తిరుపతి నాయుడు ఆరోపించాడు.మృతుని జేబులో సుసైట్ లభించి నప్పటికీ దానిని దాచే ప్రయత్నం చేయడం, మృతుని బందువులకు దానిని చూపించకుండా దానిని ల్యాబ్ లు పంపుతాననడం కేసు నేరుగార్చదానికి చేస్తున్న కుట్ర అని పేర్కొన్నారు.కావున దామోదరరావు మృతి పై సిబిఐ చే సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, అతని కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం ,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీని పై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు.కాగా ఆయన జేబులో లభించిన సూసైడ్ నోట్ ను దాచేందుకు పోలీసులు ప్రయత్నించడాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి, అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూసైడ్ నోట్ చూపించాలని ఆందోళన చేశారు. దీంతో పోలీసులు సూసైడ్ నోట్లో వివరాలను వెల్లడించారు. అందులో తన చావుకు స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్కుమార్, లావేరుకు చెందిన వైసీపీ నాయకుడు లంకపల్లి గోపి కారణమని రాసి ఉంది. దీంతో బంధువులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు వ్యతిరే కంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# విచ్చలవిడి డ్రగ్స్, గంజా కారణంగానే మహిళలపై పెచ్చురిల్లిన అత్యాచారాలు

**విశాఖపట్నం** 17 ఏళ్ల మైనర్ దళిత బాలిక గ్యాంగ్ రేప్కి గురైంది. గతంలో రాజమండ్రిలో ఇదే రకంగా దళిత యువతి అత్యాచారానికి గురైంది. సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసానికి సమీపంలో మరో దళిత యువతిని తనకు కాబోయే భర్త ముందే గ్యాంగ్ రేప్ చేశారని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు.

ఈ గ్యాంగ్ రేప్లో ముద్దాయిగా ఉన్న వెంకట్ రెడ్డిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేని దుస్థితి ఏర్పడింది. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యం కావడం, కల్తీమద్యంతో మతి చెడి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందనే భరోసాతో వైసీపీ అనుకూల రౌడీ గ్యాంగ్లు పెచ్చుమీరిపోతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగిపోతున్నాయి.

రాష్ట్రంలోని మహిళల మాన ప్రాణాలకు రక్షణ కావాలంటే జగన్ రెడ్డిని సాగనంపాలి. రాష్ట్రంలోని మహిళలంతా అపర కాళికలై జగనాసురుడి పీడ వదిలించుకోవాలని ఆమె అన్నారు..

# జైల్లో ఉన్న ఆ ఐదుగురు నా హీరోలే

- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆప్ రాజకీయాలు చేస్తుందన్న కేజ్రీవాల్
- జైలుకు వెళ్లేందుకు కూడా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు
- ఇతర పార్టీలు పట్టించుకోని విషయాలను ఆప్ పట్టించుకుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజా సంక్షేమమే ముఖ్యమని, ఇదే లక్ష్యంతో రాజకీయాలు చేస్తోందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు తాము ఎంచుకున్న మార్గం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటామని, జైలుకు వెళ్లేందుకైనా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో ఐదుగురు ఆప్ నేతలు జైల్లో ఉన్నందుకు చాలా గర్విస్తున్నానని చెప్పారు. పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న తమ ఐదుగురు నాయకులూ తన హీరోలే అని కేజ్రీవాల్ చెప్పారు. ఇతర పార్టీలు పట్టించుకోని విషయాలను పట్టించుకున్నందుకే ఆప్ ఎదిగిందని అన్నారు. పిల్లలకు మంచి చదువులు చెప్పాలని, పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని మాట్లాడితే జైలుకు పంపిస్తారా? అని ప్రశ్నించారు. మరోవైపు ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈ నెల 3న విచారణకు హాజరు కావాలని కేజ్రీవాల్ కు ఈడీ సమన్లు పంపించింది. గతంలో కూడా రెండు సార్లు ఈడీ సమన్లు పంపించింది. అయితే, ఆయన విచారణకు హాజరుకాలేదు.

# జనంలోకి జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టామో లేదో రాజకీయం కాక రేపుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలతో పొలిటికల్ మైలేజీ పెంచుకునే పనిలో పడ్డారు. అధికార వైఎస్ఆర్‌సీపీ ఒక వైపు, టీడీపీ జనసేన కూటమి మరోవైపు జనం బాట పడుతున్నారు. అభ్యర్థుల ఎంపికను ఒకవైపు ఖరారు చేస్తూనే పార్టీ విజయం కోసం రాష్ట్రపర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్ చేస్తున్నారు. జనవరి 21 నుంచి ఎన్నికల నోటిఫికేషన్ పడే వరకు జనంలో ఉండేందుకు భారీ స్కెచ్ వేస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు దీని విధివిధానాలపై ఎలాంటి సమాచారం లేకపోయినా పర్యటన ఉంటుందట.

సీఎం జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీలోని ముఖ్యులు పర్యవేక్షిస్తున్నారు. దీన్ని ఎక్కడ ప్రారంభించి ఎక్కడ ఎండ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. దీని పేరుపై కూడా కసరత్తు విస్తృతంగా జరుగుతోంది. మరో వారం పది రోజుల్లో ఈ సీఎం టూర్‌పై క్లారిటీ రానుంది.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన జగన్ ప్రజలతో మమేకమైంది చాలా తక్కువ. ఏదైనా పథకం నిధుల విడుదల కోసం బటన్ నొక్కడానికి జిల్లాలకు వెళ్లినప్పుడు కొంతమందితో నేరుగా కలిశారు.

ఆ టూర్ కూడా భారీ బందోబస్తుతో సాగేది.ప్రజలకేంటీ పార్టీ నేతలకి కూడా కలవడం లేదనే అపవాదు కూడా జగన్‌పై ఉంది. నియోజకవర్గాల అభ్యర్థులను మారుస్తున్నటైంలో కొందరు నేతలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఏదైనా జిల్లా పర్యటనకు వస్తే కానీ తమకు జగన్ దర్శన భాగ్యం ఉండటం లేదని చెవుల్లు కొరుక్కుంటున్నారు. ప్రతిపక్షాలు కూడా ఆయన పర్యటనలన్నీ పరదాల మాటున జరుగుతున్నాయని సెలెక్టెడ్ పీపులను మాత్రమే కలిసేలా ప్లాన్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఈ ఆరోపణలు, అపవాదులు తొలగించి ఇప్పుడు నేరుగా జగన్ జిల్లా పర్యటనకు సిద్ధమవుతున్నారు. జనవరి 21 నుంచి నిత్యం జనాల్లో ఉండేలా టూర్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సమయంలో సామాన్య ప్రజలకు, పార్టీ లీడర్లకు సమయం ఇచ్చి వారి ఇబ్బందులు తెలుసుకోనున్నారు. కొన్ని సమస్యలు స్పాట్‌లోనే పరిష్కరించబోతున్నారు. కొన్నింటిని లీస్ట్ చేసుకొని తర్వాత పరిష్కరిస్తామనే భరోసాను పార్టీ కేడర్‌కు, ప్రజలకు కలిగించనున్నారు.

# ఫుల్ కిక్కు

తేదీల్లో భారీగా లిక్కర్ విక్రయం జరిగింది. డిసెంబర్ 29వ తేదీ 180 కోట్లు విలువైన మద్యాన్ని విక్రయించగా డిసెంబర్ 30వ తేదీ 313 కోట్లు, డిసెంబర్ 31వ తేదీ 127 కోట్ల రూపాయల విలువైన లిక్కర్ ను విక్రయించారు. ఈ మూడు రోజుల్లోనే రూ.620 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.

ఈ సంవత్సరం కూడా తెలంగాణలో మందు బాబులు రికార్డు స్థాయిలో లిక్కర్ తాగారు. 2023 డిసెంబర్ 31 నాడు అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు తెరిచి ఉంచిందేకు ప్రభుత్వం అనుమతివ్వడంతో భారీగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబర్ 31వ తేదీ ఒక్క రోజునే 19 ప్రభుత్వ డిపోల నుంచి 1,30,000 కేసుల లిక్కర్, లక్ష 35 వేల కేసుల బీర్లు అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ నెలలోనే 4 వేల 274 కోట్ల రూపాయిల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది ఓవరాల్ గా 26 శాతం మేరకు మద్యం అమ్మకాలు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక లిక్కర్ 33 శాతం మేర సేల్ పెరుగగా.. బీరు 16 శాతం పెరిగింది. మందు తోపాటు కూల్ డ్రిక్స్ కూడా భారీగా అమ్ముడుపోయాయి. చాలా మంది లిక్కర్ కూల్ డ్రిక్స్ కలిపి తాగుతారు. అలాగే మహిళలు, మద్యం తాగాని పుషులు కూడా కూల్ డ్రింక్స్ తాగడంతో వారి విక్రయాలు కూడా భారీగా పెరిగాయి. అయితే లిక్కర్, కూల్ డ్రిక్స్ కంటే తాజా జ్యూస్ లు, మందు కలపని కల్లు చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. లిక్కర్, కూల్ డ్రింక్స్ తో పాటు మటన్, చికెన్, చేపలు కూడా భారీగా అమ్ముడయ్యాయి. ఇక తెలంగాణలో ఇప్పుడొచ్చిన ప్రభుత్వం బెల్ట్ షాపులను మూయిస్తామని చెబుతోంది. బెల్ట్ షాపులు మూయిస్తే మద్యం విక్రయాలు తగ్గే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరీష్.?

అభిప్రాయం ఉంది. దీంతో, పార్టీలో కీలకంగా ఉన్న కేటీఆర్ - హరీష్ బాధ్యతల మార్పు పైన కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది.

### హరీష్ కు కీలక బాధ్యతలు

ప్రస్తుతం కేటీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. హరీష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను కేటాయించే ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. పార్టీలో కేడర్ లో హరీష్ నాయకత్వం పైన నమ్మకం ఉంది. కేడర్ తోనూ హరీష్ కు సత్సంబంధాలు ఉన్నాయి. పార్టీకి పలు సందర్భాల్లో హరీష్ ట్రబుల్ షూటర్ గా వ్యవహరించారు.

అనేక సందర్భాల్లో కేసీఆర్ తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణలో సక్సెస్ అయ్యారు. ప్రస్తుతం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించి లోక్ సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ పూర్తిగా కేడర్ - ప్రజల మధ్యనే ఉండేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తాను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా బాధ్యతల నిర్వహణకు కేసీఆర్ సిద్దమయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కానున్నారు. లోక్ సభ ఎన్నికల వేళ ఆ సమావేశాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు కీలకంగా మారనున్నాయి.

### పార్లమెంట్‌కు కేటీఆర్

కేటీఆర్ ను లోక్ సభకు పంపాలనేది కేసీఆర్ తాజా ఆలోచనగా తెలుస్తోంది. ఇప్పటి వరకు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే, కేసీఆర్ పోటీ పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తాజాగా హరీష్ స్పష్టత ఇచ్చారు. కవితను ఎమ్మెల్సీగా కొనసాగిస్తూ కేటీఆర్ ను లోక్ సభ బరిలో దించటం ద్వారా పార్లమెంట్ లోనూ పార్టీ వాయిస్ బలంగా వినిపించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

మహారాష్ట్రలోని లోక్ సభ సీట్లలోనూ బీఆర్ఎస్ పోటీ చేయనుండటంతో కేటీఆర్ కు జాతీయ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలనేది కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో, మరో వారం రోజుల్లోనే కేసీఆర్ పార్టీ పరంగా తీసుకొనే నిర్ణయాల తో పాటుగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్దుల పైన నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# జపాన్‌లో 7.6 తీవ్రతతో భారీ భూకంపం

హెచ్చరించింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని నోటోలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తుకు చేరుకుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని వాజిమా నగరం తీరంపై సునామీ ప్రభావం ఇప్పటికే మొదలైందని, అలలు ఒక మీటరుకుపైగా ఎగిసిపడుతున్నాయని ఎన్‌హెచ్‌కే నివేదించింది. భూకంపం తర్వాత హొకురికు అణు విద్యుత్ కేంద్రంలో భద్రత, సమగ్రతను నిర్ధారించడానికి అధికారులు తనిఖీలను నిర్వహిస్తోంది. కాగా, 2011 మార్చిలో సంభవించిన భూకంపం కారణంగా ఫుకిషిమా దైచీలోని అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించింది. రియాక్టర్లు వేడెక్కి అణుధార్మికత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్లాంట్‌ను అతికష్టంతో మూసివేయాల్సి వచ్చింది.కాగా, తాజా భూకంప వల్ల జరిగిన ప్రాణ,ఆస్తినష్టం గురించి ఇంకా ఎటువంటి నివేదికలు అందలేదు. భూకంప కేంద్రం సహా మిగతా వివరాలపై అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు, ఇండోనేషియాలో భూకంపం సంభవించిన 24 గంటల్లోనే ఈ భూకంపం చోటుచేసుకుంది. ఆదివారం ఇండోనేషియా పపువా ప్రావిన్సుల రాజధాని జయపురాలోని ఉప జిల్లా అబేపురాకు ఈశాన్యంగా 162 కిలోమీటర్ల దూరంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రంలో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి సునామీ ప్రమాదం లేదని ఇండోనేషియాలోని వాతావరణ కేంద్రం జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపింది. కానీ, భూకంపం భూమిలో కేంద్రీకృతమై ఉన్నందున మరోసారి భూకంపం సంభవించే అవకాశం ఉందని జియోఫిజికల్ ఏజెన్సీ హెచ్చరికలు చేసింది. హెచ్చరించినట్టుగానే మర్నాడు జపాన్‌లో భూకంపం సంభవించింది. ఈ భూకంప సంఘటన మార్చి 11, 2011న ఈశాన్య జపాన్‌ను తాకిన వినాశకరమైన భూకంపం.. సునామీని గుర్తుచేస్తుంది. ఫుకుషిమాలో విస్తృతమైన విధ్వంసం, అణు విధ్వంసానికి దారితీసింది. ఆ విపత్తు చేదు జ్ఞాపకం ఇప్పటికీ చాలా మంది కళ్లముందు మెదలాడుతోంది. తక్షణ ప్రతిస్పందన ఆవశ్యకతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తుంది. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే.. నివాసితులు అధికారిక మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు జారీ చేసిన ఏవైనా భద్రతా సూచనలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

# సీఎం జగన్‌కు అంగన్వాడీల అల్టిమేటం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో అంగన్వాడీ వర్కర్ల సమ్మె ఉద్ధృతంగా సాగుతోంది. కనీస వేతనాలు, గ్రాట్యుటీ సహా తమ సమస్యల పరిష్కారం కోరుతూ గత 21 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. కొత్త ఏడాది వేళ ముగ్గులు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం తీరుపై అంగన్వాడీ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో ఇళ్లల్లో ఉండాల్సిన తమను జగన్ ఇలా నడి రోడ్డు మీద కూర్చోబెట్టారన్నారని మండిపడుతున్నారు. 'జగన్ ది రాతి గుండె అని అర్థమైందని ఆయనకు కనీసం కనికరం లేదు' అని అన్నారు.రాష్ట్రంలో 1.06 లక్షల మంది సమ్మెలో ఉంటే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తారా? అంటూ నిలదీశారు. 'ఎన్నికలలో ఓట్ల కోసం హామీలు ఇచ్చింది మీరు కాదా?. మీ మాటలను నమ్మి ఓట్లు వేస్తే ఇలా అన్యాయం చేస్తారా? ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె ఆగదు. జగన్ వేతనాలు పెంచేలా బటన్ నొక్కాలి కాందంటే మేము మరో మూడు నెలల్లో నొక్కే బటన్‌తో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుంది' అని అంగన్వాడీలు హెచ్చరించారు. జనవరి 3 తేదీలోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని అల్టిమేటం జారీచేశారు.'సీఎం తన పుట్టిన రోజు కానుకగా వేతనాలు పెంచుతారని భావించాం పోనీ క్రిస్మస్ రోజైనా జీతాలు పెంపుపై ప్రకటన చేస్తారని అనుకున్నాం, కొత్త ఏడాది కానుకగా అయినా డిమాండ్లను పరిష్కరిస్తారని ఆశపడ్డాం కానీ, కుటుంబాలతో ఆనందంగా జరుపుకోవాల్సిన కొత్త ఏడాదిని రోడ్లపై జరుపుకుంటున్నాం మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ ఎత్తిన ఎర్ర జెండా దింపేది లేదు ' అని శపథం చేశారు. మరోవైపు, అంగన్వాడీల వేతనాలు పెంపు అంశాన్ని ఎన్నికల తర్వాత పరిశీలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆ ఒక్కటి తప్పా మిగతా డిమాండ్లను పరిష్కరించినట్టు ప్రభుత్వం చెబుతోంది.

# హైదరాబాద్ అంటే నుమాయిష్ ఎగ్జిబిషన్

ప్రోత్సాహం అందిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, ఇంజినీర్లు, పలు సంస్థల యజమానులు కలిసి నుమాయిష్‌ను ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నుమాయిష్ రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీకి చెందిన విద్యా సంస్థల్లో 35 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ఎంతో మంది వ్యాపారవేత్తలను తయారు చేసిందని మంత్రి శ్రీధర్ బాబు కొనియాడారు. ఇక, రాష్ట్ర ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్నారని.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో మార్పులు తీసుకొస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. కాగా, నుమాయిష్ ఎగ్జిబిషన్ నేటి నుంచి ఫిబ్రవరి 15 వరకు అంటే 45 రోజులపాటు కొనసాగనుంది. నుమాయిష్ కోసం మొత్తం 2400 స్టాల్స్ ఏర్పాటు చేశారు.కాగా, నుమాయిష్ ఎంట్రీ ఫీజు గతంలో మాదిరిగానే ఉంది. గత ఏడాది రూ.10 పెంచి ధరను రూ.40గా నిర్ణయించారు. ఇప్పుడు కూడా ఈ ధరనే కొనసాగించనున్నారు. నుమాయిష్ సాధారణ రోజులలో సాయంత్రం నాలుగు నుంచి రాత్రి పదిన్నర వరకు, వీకెండ్స్, సెలవు దినాలలో రాత్రి 11 గంటల వరకు ఉంటుంది. అయితే ఈ సంవత్సరం సమయం పొడిగించే అవకాశాలు ఉన్నాయి. జనవరి 9న లేడీస్ డే పేరుతో మహిళలకు, 31న చిల్డ్రన్ డే పేరుతో పిల్లలకు నుమాయిష్ సందర్శన ఉచితం. మరోవైపు, కరోనా వ్యాప్తి నేపథ్యంలో మాస్కులు ధరించాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ : వ్యక్తి మృతి

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా నుసురాబాద్ మండలం, నాచుపల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో అపశ్రుతి చుతుచేసుకుంది.. న్యూ ఇయర్ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నాయకుడిపై దాడి చేసిన సంఘటనలో కాంగ్రెస్ నేతసాదుల రాములు మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.నిన్న రాత్రి నాచుపల్లి గ్రామంలో యువకులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన వారు న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. పార్టీ చేసుకున్నారు. పన్నెండు - ఒంట గంట సమయంలో గ్రామంలో తిరుగుతున్నప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురుపడ్డారు. గ్రామ కూడలి వద్ద ఇరు పక్షాల మధ్యవాదోపవాదాలు జరిగి ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో కాంగ్రెస్ నేత సాదుల రాములు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల ఉద్యమాన్ని పటిష్టం చేస్తాం

**హైదరాబాద్ :** దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల ఉద్యమాన్ని పటిష్టం చేస్తాం - దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా. పల్లెపాడు దామోదర్ అన్నారు. హైదరాబాద్ లోని ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య కార్యక్రమంలో పల్లెపాడు దామోదర్ ప్రసంగించారు. ప్రస్తుతం 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు వినియోగదారుల హక్కుల పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన తప్పనిసరి అని, కాబట్టి వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేస్తూ, వినియోగదారుల సంఘాలు గ్రామ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకు విస్తృతం అవుతున్న క్రమంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, కాబట్టి పోలీస్ శాఖ సహకారంతో వినియోగదారుల సంఘాలు పనిచేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఇంకా నేటి కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సమితి ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చెర్మన్ మామిడి భీం రెడ్డి, ౦ఎఅచిఅ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్పా రెడ్డి, ౦ఎఅచిఅ నేషనల్ సెక్రటరీ ఐజాక్ రాజ్, సి.సి.ఐ. సభ్యులు డా. హరిప్రియా రెడ్డి, పాల్గొని ప్రసంగించారు. అనంతరం తదుపరి మూడు సంవత్సరాలకు దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి కి అధ్యక్షుడు గా రెండవ మారు ఎన్నికైన డా. పల్లెపాడు దామోదర్ ను రెడ్ క్రాస్ సొసైటీ చెర్మన్ సన్మానించారు.

# ఎల్ఐసి 2024 డైరీని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఎల్ఐసి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లయన్ కె ఎన్ సామ్రాట్ ఆద్వర్యం లో హిమాయత్ నగర్ బ్రాంచ్ తరపున రూపొందించిన నూతన సంవస్తరం 2024 డైరీని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆయన నివాసం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో గత 20 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించి 4000 పైగా పాలసీలను చేయించిన సామ్రాట్ చేస్తున్న సేవలను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎల్ఐసి పాలసీలు తీసుకుని కుటుంబాలకు రక్షణ కల్పించాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు చిక్క దేవదాసు,బీసీ సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ బిల్లా దీపిక, ఆదర్శ కిరణం ఎడిటర్ వంగాల బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తక్కువ దూరంతోనే ఎయిర్ పోర్టుకు మెట్రో

తెలిపారు. ఆయా దేశాలకు అవసరమైన మ్యాన్పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని సీఎం రేవంత్ వివరించారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పదవిని భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ల కమిషనర్లను నియమించానని సీఎం గుర్తు చేశారు. అయితే, వారికీ అవసరమైన ఉద్యోగాలను వారే భర్తీ చేసుకుంటారని తెలిపారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించే బాధ్యత తనదన్నారు. అధికార్ల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేలా చూస్తామన్నారు. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటి ఉండదని రేవంత్ స్పష్టం చేశారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



అత్యంత అహ్లాధకర వాతావరణంలో వెలసిన అయ్యసాగర శ్రీ త్రిపురాంతకేశ్వర వీరభద్రస్వామి ఆలయం భక్తులతో కిటకిలలాడింది. అత్యంత మహిమాన్విత శ్రీవీరభద్రస్వామి పిలిస్తే పలికే దేవదేవుడని భక్తుల విశ్వాసం. ఈ సందర్బంగా ఆలయ పూజారి నాగరాజు స్వామివారికి విశేష పూజలను చేసి భక్తులకు తీర్థప్రసాధాలను అందచేసారు. ఆలాగే కొండ క్రింద ఉన్న అత్యంత పురాతన శివాలయంలో ఆలయ పూజారి శేఖర్ స్వామివారికి అభిషేకాలతో పూజాధికాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాధాలను అందచేసారు.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్త సంవత్సరం నేపద్యంలో సోమవారం నాడు రాష్ట్రంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ నేపద్యంలో యాదాద్రిలో (యాధగిరి గుట్ట) శ్రీలక్ష్మీ నరసిహస్వామిని దర్శిఃచుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తెల్లవారుజాము నుండే క్యూలైన్లలో వేచి ఉడడం కనిపించింది. సాదారణ దర్శనానికి మూడు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. అలాగే నగరం లోని దేవాలయాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు భారులుతీరి వచ్చే సంవత్సరంలో సుఖసంతోషాలను ప్రసాధించాలని కోరుకున్నారు.

### అయ్యసాగర త్రిపురాంతకేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో



నూతన సంవత్సర సందర్భంగా ఆమనగల్ మండల పరిధిలో

## సంక్రాంతి సినిమాలకు పెరిగిన పోటీ
### నాసామిర రంగ విడుదలపై అనుమానాలు




నాగార్జునతో కొత్త దర్శకుడు విజయ్ బిన్నీ తో చేస్తున్న 'నా సామి రంగ'విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. జనవరి 14న సంక్రాంతి పండగ సినిమా పోటీలో ఉన్నామని చెప్పారు. ఈ సినిమా విడుదల తేదీతో ఈసారి పోటీ చాలా రసవత్తరంగా వుండబోతోంది అని పరిశ్రమలో అందరూ ఎదురు చూస్తున్నారు.

మహేష్ బాబు టించిన 'గుంటూరు కారం' తేజసజ్జ నటించిన 'హనుమాన్' ఊజీనిబీపజీని జనవరి 12న విడుదల అవుతూ ఉండగా, వెంకటేష్ నటించిన 75వ సినిమా 'సైంధవ్' జనవరి 13న, అదే రోజు రవితేజ నటించిన 'ఈగిల్' కూడా విడుదలవుతోంది. ఇప్పుడు నాగార్జున సినిమా జనవి 14న విడుదలవుతోంది అని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇంకో పక్క తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఈ సినిమా నిర్మాతలతో సమావేశం అవుతూ వున్నారు. ఎందుకంటే కొన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం, అందుకని తేదీలు మార్చుకోండి అని అంటున్నారు, కానీ ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. అయితే తాజా సమాచారం ప్రకారం నాగార్జున 'నా సామి రంగా' సినిమా షూటింగ్ ఇంకా చాలా వుంది అని ఒక సమాచారం.

## చిరంజీవి తాజా చిత్రం
### రానా ఔట్..
## కునాల్ కపూర్ ఇన్



మెగాస్టార్ చిరంజీవి 'బింబిసార' సినిమా దర్శకుడు మల్లిడి వశిష్టతో ఒక ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా మొదలై, చాలా సన్నివేశాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. అయితే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించే ముందు ఈ సినిమాలో రానా దగ్గుబాటి విలన్ గా చేస్తున్నారని ప్రచారం సాగింది.ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం రానా దగ్గుబాటి ఈ సినిమా నుండి తప్పుకున్నారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా ఫాంటసీ మూవీ అవటం, ఇందులో రానా వెయ్యబోయే పాత్ర అతను ముందు ముందు చెయ్యబోయే హిరణ్యకశిపుడి పాత్రతో పోలి ఉండటం అందుకు కారణం అని అంటున్నారు. ఈ రెండు పాత్రలు ఒకే విధంగా కనిపిస్తాయని రానా అనుకోవటంతో చిరంజీవి సినిమా నుండి రానా తప్పుకున్నారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. రానా తప్పుకోవడంతో చిత్ర నిర్వాహకులు వెంటనే అతనికి బదులు హిందీ నటుడు కునాల్ కపూర్ ని తీసుకున్నారని తెలిసింది. కునాల్ కపూర్ ఎక్కువ తెలుగు సినిమాలు చెయ్యలేదు, ఇంతకు ముందు నాగార్జున నాని లు నటించిన 'దేవదాస్' సినిమాలో ఒక పాత్ర చేసాడు. అంతే తరువాత ఇప్పుడు ఈ చిరంజీవి సినిమాలో నటిస్తున్నారు. రానా బదులుగా ఈ సినిమాలోకి వచ్చిన కునాల్ కపూర్ ఈ సినిమా కోసం షూటింగ్ కూడా మొదలెట్టేసాడు అని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం అన్నపూర్ణ స్టూడియోలో ఈ సినిమా చిత్రీకరణలో కునాల్ కపూర్ పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఇతను ఈ సినిమాలో విలన్ గా చేస్తున్నారు. ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నారు, ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.

# దేవర నుంచి ఎన్టీఆర్ లుక్స్




ఎన్టీఆర్ హీరోగా,జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న 'దేవర'చిత్రం అప్‌డేట్ గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం వచ్చిన వేళ టీజర్, గ్లింప్ ఏదైనా వదులుతారేమో అని ఎదరుచూశారు. కానీ ఎన్టీఆర్ కొత్త లుక్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దాంతో అభిమానులకు ఓ శుభవార్త కూడా చెప్పారు. ఈ నెల 8న పవర్‌ఫుల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిఫైయింగ్ దేవర ఈయర్' అంటూ ఎనిమిదో తేదిన సాలిడ్ గ్లింప్స్ రాబోతోంది అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పడవ మీద రౌద్రంగా చూస్తూ నిల్చున ఎన్టీఆర్ లుక్ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. ఆమెకిది తెలుగులో తొలి చిత్రం. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు.

## గతేడాది నాకెంతో ప్రత్యేకం : అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు గడిచిన ఏడాది ఎంతో ప్రత్యేకం. 'పుష్ప' మాస్ మసాలా చిత్రంలో ఉత్తమ నటనకుగానూ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి దాకా ఎవరూ సాధించలేని ఘనతను అల్లు అర్జున్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ఓ ట్వీట్ చేశారు. గత ఏడాది తాను ఎన్నో ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. అభిమానులు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెబుతూ.. 2023 అందించిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 'పలు విధాలుగా 2023 నాకెంతో ప్రత్యేకం. గడిచిన ఏడాది నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. కృతజ్ఞతతో ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు బన్నీ. ప్రేక్షకుల అంచనాలను అందుకునేలా దర్శకుడు సుకుమార్ 'పుష్ప2'ను రూపొందిస్తున్నారు. జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశంలో అల్లు అర్జున్ గంగమ్మ తల్లిగా కనిపించడం సినిమాకే హైలైట్‌గా ఉంటుందని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అభిమానుల్లో ఆసక్తిరేకెత్తించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఈ ఏడాదిఆగస్టు15నపుష్ప -2 విడుదల కానుంది.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..



అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ ఈ చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్ లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు సీక్వెల్ ఇది. షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. కొత్త ఏడాది 2024 ప్రారంభం సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు.


పాడుబడ్డ భవంతిలో నాట్య కళాకారిణి లుక్‌లో అంజలి కనిపిస్తోంది. ఓ వైపు అంజలి లుక్.. మరో వైపు భవంతి బ్యాక్ డ్రాప్ చూస్తుంటే సరికొత్త కథ, కథనంతో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' ఈ ఏడాది ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైందని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' చిత్రాన్ని మేకర్స్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. 'గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. ఇంకా ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్‌లతో పాటు ఈ సీక్వెల్‌లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే 'గీతాంజలి మళ్లీ వచ్చింది'లో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది.

## టిల్లు-2 పోస్టర్ విడుదల




టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డీజే టిల్లు ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది.ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## విభిన్నంగా సుందరం మాస్టర్




టాలీవుడ్ కమెడియన్ వైవా హర్ష కథనాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సుందరం మాస్టర్ . ఈ సినిమాకు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్ పై మాస్ మహారాజా రవితేజ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ విడుదల తేదీని రవితేజ అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాలో వైవా హర్ష ఇంగ్లీష్ టీచర్‌గా కనిపించ బోతుండగా.. మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెటూరుకు సుందరం మాస్టర్ ఇంగ్లీష్ టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ క్రమంలో అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి అనేది సినిమా స్టోరీ.

# కేంద్రంపైనే రేవంత్ ఆశలు

**- పథకాల అమలు కష్టాలు - అప్పుల దిబ్బగా తెలంగాణ - లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ సర్కార్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం కొత్త రుణాల కోసం ప్రయత్నిస్తోంది. డిసెంబర్ 7న కొలువు తీరిన రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే రూ 1,400 కోట్ల మేర రుణం తీసుకుంది. వచ్చే మూడు నెలల కాలంలో రిజర్వ్ బ్యాంక్ నుంచి రూ 13 వేల కోట్ల రుణ సేకరణకు నిర్ణయించారు. ఇక గ్యారెంటీల అమలుకు ఆర్థిక సర్దుబాటు ప్రభుత్వానికి పరీక్షగా మారుతోంది. మరో వైపు లోక్ సభ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. దీంతో, ఇప్పుడు రేవంత్ కేంద్రం వైపు చూస్తున్నారు.



### ఆర్థిక కష్టాలు..

తెలంగాణ కొత్త ప్రభుత్వాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన రేవంత్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా ప్రజల ముందు ఉంచింది. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీల అమలు ఇప్పుడు రేవంత్ కు సవాల్ గా నిలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ పట్టు కొనసాగాలంటే ఈ పథకాలు అమలు కీలకంగా మారనుంది. అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లో అమలు చేస్తామని గతంలో హామీ ఇచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లక్ష్యం మేరకు రుణ సేకరణ నాలుగు నెలల ముందే దాదాపు పూర్తయింది. దీంతో, ప్రస్తుత ప్రభుత్వానికి రుణ సేకరణ కష్టంగా మారుతోంది.

### పూర్తయిన రుణ పరిమితి..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) లో రూ 38,234 కోట్ల మేర రుణాలు తీసుకోనున్నట్లు బడ్జెట్ లో గత ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపాదించిన రుణాలను ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా సేకరించటం సాధారణం జరిగే ప్రక్రియ. అయితే, అసెంబ్లీ ఎన్నికల వేళ ముందుగానే బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా రుణ సదుపాయం వినియోగించుకుంది. ఎనిమిది నెలల కాలంలోనే గత ప్రభుత్వం రూ 38,151 కోట్ల రుణాలను తీసుకుందని కాగ్ వెల్లడించింది. దీంతో, రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే రూ 1,400 రుణం సేకరించింది. వీటితో కలిపితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం మొత్తంగా రూ 39,551 కోట్లు అప్పుగా తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది.

### కేంద్రం సడలింపు ఇస్తేనే..

కొత్తగా రుణాలు సేకరించాలంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలకు అన్వేషిస్తోంది. ఎఫ్ఆర్బీఎం కింద రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే రుణ పరిమితి నిబంధనలను కేంద్ర ఆర్థిక శాఖ సడలిస్తేనే మార్చి వరకు కొత్త రుణాలు తీసుకోవటానికి రేవంత్ ప్రభుత్వానికి అవకాశం ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు సడలింపు కోరుతూ కేంద్రానికి వినతులు వస్తాయి.

వీటిని కేంద్రం సైతం సానుకూలంగా పరిశీలిస్తుంది. తాజాగా ప్రధానితో సీఎం రేవంత్, భట్టి సమావేశమయ్యారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కేంద్రం నుంచి సహకారం తీసుకోవటంలో ఎలాంటి బేషజాలకు పోమని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేసారు. దీంతో, ఇప్పుడు తెలంగాణ కు ఆర్థికంగా వెసులుబాటు కలిగించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంటుందా లేదా అనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# దేశంలో క్రమంగా పెరుగుతున్న కరోనా

**- తాజాగా 636 కేసులు నమోదు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** దేశంలో కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా తాజాగా 636 కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4వేల 394కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. గడిచిన 24 గంటల్లో కరోనా తో ముగ్గురు మరణించారు. కేరళలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతిచెందినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. గత వారంలో రోజుల కరోనా కేసులను పరిశీలిస్తే రోజురోజుకు కరోనా కేసులు క్రమంగా పెపెరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ చెబుతోంది. ప్రస్తుత ఎన్ ఫెక్షన్ కేసులకు ప్రధాన కారణం కొత్త వేరియంట్ జెఎన్1 అని డాక్టర్లు అంటున్నారు. అయితే ఇటీవల నమోదు అయిన కరోనా కేసుల్లో అత్యంత తీవ్ర ప్రభావం చూపేవి కావని... రోగులు త్వరగా కోలుకుంటున్నారని చెబుతున్నారు. చాలా మందిలో తేలికపాటి లక్షణాలు కనిపిస్తున్నా యని చెబుతున్నారు. ఈ క్రమంలో కరోనా కొత్త కేసులు పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. బయటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. 2019లో మొదలైన కరోనా.. ఇంకా దేశాన్ని విడిచి పోలేదని.. దాని ప్రభావం ఇంకా ఉందని అంటున్నారు. నాలుగేళ్లు గా దేశవ్యాప్తంగా 4.5 కోట్లు మంది కరోనా బారిని పడ్డారు. 5.3 లక్షల మందికి పైగా చనిపోయారు.

# భారతదేశానికి 2024 కీలకమైనది

**- శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి**



**తిరుమల (ప్రశ్న న్యూస్):** భారతదేశానికి 2024 కీలకమైన ఏడాదని తెలంగాణ భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారా దర్శన అనంతరం ఆలయం వెలుపల కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ వంటి ప్రపంచ దేశాల సమస్యలు ఈ ఏడాదిలో పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. అందులో భారత్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని చెప్పారు.

# సీతాఫలమండి డివిజన్ అక్రమ నిర్మాణాలపై చర్యలు ఏవి.?

- నోటీసులు కూడా ఇవ్వని టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులు
- రాజకీయ నాయకుల అండతో అక్రమ నిర్మాణాలా
- సీతాఫలమండి డివిజన్ అక్రమ నిర్మాణాలకు పై చర్యలకు జంకుతున్న అధికారులు
- ధికారులు మామూళ్లు తీసుకొని చర్యలు తీసుకోరా









**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సీతాఫలమండి డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది. ఇంత జరుగుతున్న నార్త్ జోన్ జోనల్ కమిషనర్ మాత్రం నిమ్మకు నేరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మౌనం వహించడం విడ్డూరంగా మారిందని ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గాని కి అక్రమ నిర్మాణాలు పెట్టింది పేరు అన్నట్లుగా మారింది పరిస్థితి. టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు స్పందించడం లేదని అక్రమ నిర్మాణాలకు బయట వైపు రంగులు వేసుకొని లోపలవైపు తర్వాగా పనులు పూర్తి చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధి చెప్పడం విడ్డూరంగా మారింది. అయితే శ్రీనివాస నగర్ కాలనీలోని నాలా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేసిన ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనుక ఓ బిఆర్ఎస్ నాయకుని హస్తం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణం చేస్తుంటే ఇటు న్యాక్ ఇంజనీరింగ్ అధికారులు, అటు టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం ప్రజా శ్రేయస్సుకు ఇబ్బందిగా మారింది. పక్క ఇంటి నెంబర్ 11-3-392/2/ఎ లో, పక్కింటి నెంబర్ 11-3-394 లో ఎదురు ఇంటి నెంబర్ 11-3-386/1/సి/3, అక్రమ నిర్మాణాలు చేస్తున్న ఇప్పటివరకు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేయకపోవడం విడ్డూరంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన నార్త్ జోన్ జోనల్ కమిషనర్, సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని లేని పక్షంలో జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ సీరియస్ యాక్షన్ తీసుకోవాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# గవర్న్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిఎం, మంత్రులు



**హైదాబాద్(ప్రశ్న న్యూస్):** రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైకి సీఎం రేవంత్ రెడ్డి న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. రాజ్ భవన్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ గవర్నర్ దంపుతలకు పుష్పగుచ్చం ఇచ్చి విషెస్ చెప్పారు. సీఎంగా రేవంత్ రాజ్ భవన్ కు వెళ్లడం ఇదే తొలిసారి. రేవంత్ వెంట మంత్రులు కొండా సురేఖ, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉన్నారు. అంతకుముందు సెక్రటేరియట్ లో కొత్త ఏడాది హంగామా కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విషెస్ చెప్పారు మంత్రులు. మంత్రి సీతక్క రేవంత్ ను కలిసి విషెస్ చెప్పారు. ఇందిరాగాంధీ ఫోటోను రేవంత్ కు బహుమతిగా ఇచ్చారు. అధికారులు, మినిస్టర్స్, పరస్పరం న్యూఇయర్ విషెస్ చెప్పుకున్నారు. మరోవైపు సీఎంను కలిసేందుకు జనం క్యూకట్టారు. సెక్రటేరియట్ చుట్టూ సీఎం రేవంత్ కటౌట్స్ ఏర్పాటు చేశారు.

## సిఎం రేవంత్‌ను ఆశీర్వదించిన యాదాద్రి అర్చకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేదపండితులు ఆశీర్వదించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అర్చకులు వారి ఆశీర్వచనాలు అందించి ప్రసాదాలు అందచేశారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం ఇందులో ఉన్నారు. దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ కూడా ఉన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588